నేటి నిజం

తెలుగు దినపత్రిక

website:www.netinijam.com

E-mail : netinijam93@gmail.com

జోబైడెన్‌ను కలవనున్న ప్రధాని మోదీ

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 4:భారత ప్రధాని నరేంద్ర మోదీ అమెరికా పర్యటనకు వెళ్లున్నారు. సెప్టెంబర్ నెలాఖారులో ప్రధాని అమెరికా పర్యటన ఉంటుందని సమాచారం. వాషింగ్టన్, న్యూయార్క్ లకు వెళ్లి అమెరికా అధ్యక్షుడు జో బైడెన్‌ను మోదీ కలవనున్నారు. అమెరికా అధ్యక్షుడిగా బైడెన్ ఎన్నికైన తర్వాత మోదీ తొలిసారిగా అమెరికా పర్యటనకు వెళ్తున్నారు. సెప్టెంబర్ 22 నుంచి 27తేదీల మధ్యలో మోదీ అమెరికా పర్యటన ఉంటుందని విశ్వసనీయ వర్గాలు తెలిపాయి.

అఫ్ఘానిస్తాన్ తలిబన్ల వశమైన నేపథ్యంలో మోదీ అమెరికా పర్యటనకు ప్రాధాన్యత ఏర్పడింది. అఫ్ఘానిస్తాన్ లో నెలకొన్న పరిస్థితులపైన కూడా మోదీ చర్చించనున్నట్లు తెలుస్తుంది. గతంలో అగ్రరాజ్య అధ్యక్షుడు బైడెన్ తో మోదీ మూడు సార్లు వర్చువల్ మీటింగ్ లలోనూ పాల్గొన్నారు. జీ7 సదస్సులో భాగంగా యూకేకు వెళ్లి బైడెన్ ను మోదీ కలుస్తారని అంతా భావించారు. అయితే, అనివార్య కారణాలతో ప్రధాని పర్యటన రద్దు అయింది. అయితే, ఈ సారి ప్రత్యేకంగా బైడెన్ ను మోదీ సమావేశం కాబోతున్నారు.

హైదరాబాద్ ఆదివారం 5-9-2021 RNI No.52865/93·Postal No\.H/SD/258/2020-2022 ఎడిటర్: బైస దేవదాస్: సెల్:9000065433 సంపుటి :28 సంచిక: 30 పేజీలు: 4 వెల: రూ.1/-

హుజురాబాద్ ఉప ఎన్నిక వాయిదా

హుజురాబాద్ , సెప్టెంబర్ 4: హుజురాబాద్ ఉప ఎన్నిక వాయిదా పడింది. ఈ మేరకు కేంద్ర ఎన్నికల సంఘం ప్రకటించింది. కరోనా కారణంగా ఉపఎన్నికలు వాయిదా వేస్తున్నట్లు ఎన్నికల కమిషన్ పేర్కొంది. హుజురాబాద్‌తో పాటు ఆంధ్రప్రదేశ్‌లోని కడప జిల్లా బద్వేల్ నియోజకవర్గానికి కూడా ఉప ఎన్నిక జరగాల్సి ఉంది. అయితే ఇప్పట్లో ఈ రెండు నియోజకవర్గాలకు ఉపఎన్నికలు ఉండవని ఎన్నికల కమిషన్ తెలిపింది. అయితే మళ్లీ ఎన్నికలు ఎప్పుడు నిర్వహిస్తారనే విషయంపై మాత్రం స్పష్టత లేదు. కరోనా నేపథ్యంలో ఉప ఎన్నికను వాయిదా వేసినట్లు సీఈసీ పేర్కొంది. కాగా, మాజీ మంత్రి ఈటల రాజేందర్ రాజీనామాతో హుజురాబాద్‌లో.. వైసీపీ ఎమ్మెల్యే హఠాత్తుగా మరణించడంతో బద్వేల్‌లో ఉప ఎన్నిక అనివార్యమైంది.

మరోవైపు ఈటల రాజేందర్ రాజీనామా ఆమోదం అనతరం రాష్ట్రంలోని ప్రధాన పార్టీలు ఉప ఎన్నిక కోసం ఎదురు చూస్తున్నాయి. ఇప్పటికే బీజేపీ, టీఆర్ఎస్ పార్టీలు ప్రచారాన్ని కూడా ముమ్మరం చేశాయి. టీఆర్ఎస్ తరుపున అభ్యర్థిగా గెల్లు శ్రీనివాస్ యాదవ్ ను రంగంలో దింపగా.. బీజేపీ తరుపున మాజీ మంత్రి ఈటల బరిలో ఉన్నారు. ఇక, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని ఇంకా అధికారికంగా ప్రకటించలేదు.

హుజురాబాద్ ఉప ఎన్నికల వేళ సీఎం కేసీఆర్ ప్రకటించిన దళిత బంధు ప్రకటించారు. ఉప ఎన్నికలో ఈ పథకం తమకు అనుకులంగా మారుతుందని గులాబీ నేతలు భావించారు. ఈ పరిస్థితుల్లో హుజూరాబాద్ ఉప ఎన్నిక కొంత ఆలస్యంగా జరిగితే, అక్కడ రాజకీయంగా తమకు ప్రయోజనం కలుగుతుందని టీఆర్ఎస్ ముఖ్యులు భావిస్తున్నట్లు తెలుస్తోంది.

బెంగాల్, ఒడిశాల్లో సెప్టెంబర్ 30న ఉపఎన్నికలు.. పండుగల సీజన్ తర్వాతే హుజూరాబాద్ బైపోల్..!

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 4: పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతాబెనర్జి అభ్యర్థనను కేంద్ర ఎన్నికల సంఘం ఎట్టకేలకు అంగీకరించింది. బెంగాల్‌లో మమతాబెనర్జి బరిలో దిగాలని భావిస్తున్న భవానీపూర్ అసెంబ్లీ స్థానానికి సెప్టెంబర్ 30న ఉప ఎన్నిక నిర్వహించనున్నట్లు ప్రకటించింది. అదేవిధంగా బెంగాల్లోని షంషేర్‌గంజ్, జాంగీర్‌పూర్ అసెంబ్లీ స్థానాలకు, ఒడిశాలోని పిప్లీ అసెంబ్లీ స్థానానికి కూడా సెప్టెంబర్ 30న ఉప ఎన్నిక నిర్వహించనున్నట్లు తెలిపింది.

ఈ ఉపఎన్నికల్లో పోలైన ఓట్లను అక్టోబర్ 3న లెక్కించి ఫలితాలు వెల్లడించనున్నట్లు కేంద్ర ఎన్నికల సంఘం స్పష్టంచేసింది. రాష్ట్రంలో ఖాళీగా ఉన్న ఏడు అసెంబ్లీ స్థానాలకు సాధ్యమైనంత త్వరగా ఎన్నికలు నిర్వహించాలంటూ బెంగాల్‌కు చెందిన అధికార తృణమూల్ కాంగ్రెస్ పార్టీ గత జూలైలో ఎన్నికల సంఘానికి విజ్ఞప్తి చేసింది. ఈ నేపథ్యంలో బెంగాల్లో బై ఎలక్షన్‌లకు సంబంధించిన షెడ్యూల్‌ను విడుదల చేసింది. వాస్తవానికి మొత్తం 13 రాష్ట్రాల్లో ఉప ఎన్నికలు జరుగాల్సి ఉండగా.. ఆంధ్రప్రదేశ్, అసోం, బీహార్, హర్యానా, హిమాచల్‌ప్రదేశ్, మధ్యప్రదేశ్, మేఘాలయా, రాజస్థాన్, తెలంగాణ, ఉత్తరాఖండ్, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాల ప్రధాన కార్యదర్శులు కరోనా మహమ్మారి ప్రభావం, పండుగల నేపథ్యంలో ఉపఎన్నికల నిర్వహణపై విముఖత వ్యక్తం చేస్తూ ఈసీకి లేఖలు రాశారు. పండుగల సీజన్ తర్వాత ఎన్నికలు నిర్వహించాలని సలహా ఇచ్చారు. అదే సమయంలో పశ్చిమబెంగాల్, ఒడిశా రాష్ట్రాలు మాత్రం తమ రాష్ట్రాల్లో మహమ్మారి కంట్రోల్‌లో ఉన్నదని, ఎన్నికలకు తాము సిద్ధమేనని తెలిపాయి.

ఈ నేపథ్యంలో ఎన్నికల సంఘం పశ్చిమబెంగాల్, ఒడిశా రాష్ట్రాల్లో ఉప ఎన్నికల నిర్వహణకు సంబంధించి షెడ్యూల్ ప్రకటించింది. తెలంగాణలో ఖాళీగా ఉన్న హుజూరాబాద్ సహా ఇతర రాష్ట్రాల్లో అసెంబ్లీ స్థానాలకు పండుగల సీజన్ తర్వాతే ఉప ఎన్నికలు నిర్వహించే అవకాశం ఉన్నది.

ధరణిని సక్రమంగా అమలు చేయాలి.. కలెక్టర్లకు సీఎస్ సూచన

హైదరాబాద్ , సెప్టెంబర్ 4: నూతనంగా నియామకమైన ఆయా జిల్లాల కలెక్టర్లతో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సోమేశ్ కుమార్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. కొత్త కలెక్టర్లకు ధరణి పోర్టల్‌పై అవగాహన కల్పించిన సీఎస్ సోమేశ్ కుమార్.. పలు సూచనలు చేశారు.

ఈ సందర్భంగా సీఎస్ సోమేశ్ కుమార్ మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ ఆలోచనలకు అనుగుణంగా ధరణి పోర్టల్‌ను రూపొందించడం జరిగిందని తెలిపారు. భూసమస్యల పరిష్కారానికి అద్భుత పోర్టల్ ధరణి సీఎస్ పేర్కొన్నారు. దేశంలో మరే రాష్ట్రం ఇలాంటి వ్యవస్థను ఏర్పాటు చేయలేదు. ధరణి పోర్టల్ ప్రారంభమైన ఏడాదిలోనే 8 లక్షలకు పైగా లావాదేవీలు జరిగాయని తెలిపారు. ధరణి ఆపరేటింగ్ సిస్టమ్ మొత్తం ఆన్ లైన్ స్లాట్ బుకింగ్ ఆధారంగా మాత్రమే పని చేస్తుందని ప్రధాన కార్యదర్శి తెలిపారు. కలెక్టర్లు ధరణి వ్యవస్థను సక్రమంగా అమలు చేయాలి. పెండింగ్‌లోని ఫిర్యాదుల పరిష్కారంపై దృష్టి సారించాలని సూచించారు. అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో, పారదర్శకంగా పనిచేసే విధంగా ధరణి మాడ్యూల్స్‌ను అభివృద్ధి చేసినట్లు తెలిపారు. పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా ధరణి గ్రీవేన్స్‌ను పరిష్కరించడంపై ఉదాహరణలతో జిల్లా కలెక్టర్లకు సీఎస్ వివరించారు.

యాదాద్రిని సందర్శించిన బీసీ కమిషన్ చైర్మన్

యాదాద్రి భువనగిరి, సెప్టెంబర్ 4: : యాదాద్రి శ్రీలక్ష్మి నరసింహా స్వామి వారిని బీసీ కమిషన్ చైర్మన్ వకులాభరణం కృష్ణ మోహన్ రావు కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. సభ్యులు కిశోర్ గౌడ్, సుభప్రద్ పటేల్, ఉపేందర్ కూడా స్వామి వారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అధికారులు, అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. నేరుగా బాలలయంలోకి వెళ్లిన చైర్మన్, స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ అర్చకులు వేద ఆశీర్వచనం చ్చి, స్వామి తీర్థ ప్రసాదాలను అందజేశారు.

ఏపీలో కొత్తగా 1502 కరోనా కేసులు.. 16 మరణాలు

అమరావతి, సెప్టెంబర్ 4:ఆంధ్రప్రదేశ్ లో కరోనా కేసులు మళ్లీ 1500 దాటాయి. గడిచిన 24 గంటల్లో 63,717 మంది సాంపిల్స్ పరీక్షించగా.. కొత్తగా 1,502 మందికి పాజిటివ్ నిర్ధారణ అయింది. కోవిడ్ కారణంగా 16 మంది ప్రాణాలు కోల్పోయారు. కరోనా నుంచి 1525 మంది కోలుకోగా.. ప్రస్తుతం 14,883 యాక్టివ్ కేసులు ఉన్నాయి. రాష్ట్రంలో ఇప్పటి వరకు నమోదైన కేసుల సంఖ్య 2019702కి చేరగా.. ఇందులో 1990916 మంది పూర్తిగా కోలుకున్నారు. రాష్ట్రవ్యాప్తంగా 13,903 మంది మరణించారు. కోవిడ్ వల్ల చిత్తూరులో నలుగురు, కృష్ణ, పశ్చిమ గోదావరి జిల్లాల్లో ముగ్గురు చొప్పున, తూర్పు గోదావరి, గుంటూరు జిల్లాల్లో ఇద్దరు చొప్పున మృతి చెందారు. కర్నూలు, ప్రకాశం జిల్లాల్లో ఒక్కొక్కరు చనిపోయారు.

చరిత్రలో నేటినిజం



అకాడమిక్ క్యాలెండర్ విడుదల.. 166 రోజుల పాటు ప్రత్యక్ష తరగతులు

హైదరాబాద్ , సెప్టెంబర్ 4: ఈ నెల 1వ తేదీ నుంచి పాఠశాలలు పునఃప్రారంభమైన నేపథ్యంలో తెలంగాణ విద్యా శాఖ అకాడమిక్ క్యాలెండర్‌ను శనివారం విడుదల చేసింది. మొత్తం 213 రోజులు పని దినాలు ఉండగా, ఇందులో 166 రోజుల పాటు ప్రత్యక్ష తరగతులు జరగనున్నాయి. మిగతా 47 రోజుల్లో వర్చువల్ మెథడ్‌లో తరగతులు నిర్వహించనున్నారు. ఇక పదో తరగతి విద్యార్థులకు 2022, జనవరి 10వ తేదీ నాటికి సిలబస్ పూర్తి చేయాలని అధికారులు పేర్కొన్నారు. ఫిబ్రవరి 28 నుంచి ప్రీ ఫైనల్ ఎగ్జామ్స్ నిర్వహించనున్నట్లు తెలిపారు. మార్చి, ఏప్రిల్ మాసాల్లో టెన్త్ ఫైనల్ ఎగ్జామ్స్ నిర్వహిస్తామని వెల్లడించారు. పాఠశాలల చివరి వర్కింగ్ డే ఏప్రిల్ 23. ఏప్రిల్ 24 నుంచి జూన్ 12 వరకు వేసవి సెలవులు ప్రకటించారు.

దసరా సెలవులు : 06.10.2021 - 17.10.2021 (12 రోజులు)

క్రిస్మస్ సెలవులు : 22.12.2021 - 28.12.2021 (7 రోజులు)

సంక్రాంతి సెలవులు : 11.01.2022 - 16.01.2022 (6 రోజులు)

వేసవి సెలవులు : 24.04.2022 - 12.06.2022

బడుల్లో పెరిగిన విద్యార్థుల హాజరు శాతం

హైదరాబాద్ , సెప్టెంబర్ 4: రాష్ట్ర వ్యాప్తంగా అన్ని పాఠశాలల్లో రోజురోజుకు విద్యార్థుల హాజరు శాతం పెరుగుతూ వస్తుంది. ఆయా పాఠశాలల్లో కొవిడ్ నిబంధనలను పాటిస్తూ విద్యార్థుల ఆరోగ్యం పట్ల సంబంధిత అధికారులు తగిన చర్యలు తీసుకుంటున్నారు. దీంతో విద్యార్థుల తల్లిదండ్రులు సైతం తమ బిడ్డలను బడులకు పంపించేందుకు ఆసక్తి చూపుతున్నారు.

అయితే 4వ రోజు పాఠశాలల్లో విద్యార్థుల హాజరు శాతం స్వల్పంగా పెరిగింది. నిన్నటి కంటే 2 శాతం అదనంగా విద్యార్థులు హాజరయ్యారు. శనివారం రాష్ట్ర వ్యాప్తంగా 32.15 శాతం హాజరు నమోదైంది. ప్రభుత్వ పాఠశాలల్లో 46.05 శాతం విద్యార్థులు హాజరయ్యారు. ఎయిడెడ్ పాఠశాలల్లో 22.55 శాతం నమోదు కాగా.. ప్రైవేట్ పాఠశాలల్లో 23.64 శాతం మంది విద్యార్థులు హాజరైనట్లు అధికారులు వెల్లడించారు.

టీచర్లకు మంత్రి సత్యవతి రాథోడ్ ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు

హైదరాబాద్ , సెప్టెంబర్ 4: మాజీ రాష్ట్రపతి సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి (సెప్టెంబర్ 5)ని పురస్కరించుకుని, నిర్వహించుకునే ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఉపాధ్యాయులందరికీ రాష్ట్ర గిరిజన, స్త్రీ ? శిశు సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్ శుభాకాంక్షలు తెలిపారు.

విద్య ద్వారానే మానవ వనరులు అభివృద్ధి అవుతాయని, మానవ వనరుల ద్వారానే బంగారు తెలంగాణ సాధించవచ్చనే గొప్ప లక్ష్యంతో ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణలో విద్యకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నారని మంత్రి సత్యవతి పేర్కొన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా అత్యధిక గురుకులాలు పెట్టి, నాణ్యమైన విద్యను అందిస్తున్నారు అని తెలిపారు.

కోవిడ్ -19 సందర్భంగా దాదాపుగా ఏడాదిన్నర కాలంగా విద్యాసంస్థలు మూతబడ్డాయి. ఈ క్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు అనేక ఇబ్బందులు ఎదుర్కొ న్నారని, ఈ నెల నుంచే విద్యాలయాలు పునఃప్రారంభమైనందున కోవిడ్ నిబంధనలు పాటిస్తూ, విద్యార్థుల ఆరోగ్యాన్ని పరిరక్షిస్తూ, విద్యను అందించాలన్నారు.

కొత్త ఐపీఎస్ ఆఫీసర్లను ఇవ్వండి.. కేంద్ర హోంమంత్రిని కోరిన సీఎం కేసీఆర్

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 4:తెలంగాణ రాష్ట్రానికి ఐపీఎస్ ఆఫీసర్ల సంఖ్యను పెంచాలని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షాను ఇవాళ సీఎం కేసీఆర్ కోరారు. ఢిల్లీ పర్యటనలో ఉన్న సీఎం కేసీఆర్ ఇవాళ మధ్యాహ్నం అమిత్ షాను కలిశారు. ఈ సందర్భంగా ఆయన కొన్ని వినతులు చేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన రెండేళ్ల తర్వాత జిల్లాల పునర్ వ్యవస్థీకరణ జరిగిందని, దాంతో కొత్త జిల్లాలు, కొత్త జోన్లు, కొత్త మల్టీజోన్లు ఏర్పడ్డాయని, దానికి తగినట్లే పోలీసు శాఖలోనూ మార్పులు జరిగాయన్నారు.

అయితే పోలీసు శాఖలో ఐపీఎస్ ఆఫీసర్ల సంఖ్యను పెంచాలని ఈ సందర్భంగా సీఎం కేసీఆర్ కేంద్ర మంత్రిని కోరారు. పోలీసు శాఖలో జరిగిన మార్పుల వల్ల సీనియర్ డ్యూటీ పోస్టుల సంఖ్య 75 నుంచి 105కు పెరిగిందని, ఇక ఐపీఎస్ కేడర్ పోస్టుల సంఖ్య కూడా 139 నుంచి 195కు పెరిగాయని సీఎం కేసీఆర్ ఓ లేఖలో కేంద్ర హోంశాఖ మంత్రికి తెలిపారు.

ఈ నేపథ్యంలో పటిష్టమైన పోలీసు వ్యవస్థను ఏర్పాటు చేసేందుకు, పరిపాలనా నిర్వహణకు అనుగుణమైన రీతిలో ఐపీఎస్‌ల సంఖ్యను పెంచాలని సీఎం కేసీఆర్ కోరారు. పోలీసు ఆఫీసర్లకు సంబంధించిన అంశాన్ని కేంద్ర హోంశాఖకు తెలియజేశానని, కొత్త కమిషనర్లు, డీఐజీలు, ఎస్పీలు, ఐజీపీల అవసరం ఉందని సీఎం తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ అవసరాన్ని ప్రత్యేక కేసుగా పరిగణించి, ఐపీఎస్ క్యాడర్ సమీక్ష నిర్వహించాలని, తద్వారా అవసరమైన ఆఫీసర్లను కేటాయించాలని సీఎం కేసీఆర్ కేంద్ర మంత్రికి విజ్ఞప్తి చేశారు. కొత్తగా 29 సీనియర్ డ్యూటీ పోస్టులతో పాటుగా మొత్తం 195 ఐపీఎస్ పోస్టులు మంజూరు చేయాలని వినతిపత్రంలో కోరారు.

కొన్ని కార్యక్రమాల్లోనే ఆత్మసంతృప్తి: మంత్రి కేటీఆర్

హైదరాబాద్ , సెప్టెంబర్ 4:కొన్ని కార్యక్రమాల్లో మాత్రమే ఆత్మసంతృప్తి దొరుకుతుందని మంత్రి కేటీఆర్ అన్నారు. ఆశయం మంచిదైనప్పుడు, ఆలోచన మంచిదైనప్పుడు, సంకల్ప బలం ఉన్నప్పుడు మనం అనుకున్నవన్నీ జరిగితీరుతాయని చెప్పారు. దానికి గొప్ప ఉదాహరణ స్పర్శ్ హాస్పిస్ అన్నారు. క్యాన్సర్ రోగుల కోసం హైదరాబాద్‌లోని ఖాజాగూడలో నూతనంగా నిర్మించిన స్పర్శ్ హాస్పిస్ భవనాన్ని మంత్రి కేటీఆర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. స్పర్శ్ హాస్పిస్ నుంచి ఆహ్వానం వచ్చే వరకు పాలియేటివ్ కేర్ అంటే ఏంటో తెలియదని చెప్పారు. పాలియేటివ్ కేర్ గురించి స్వయంగా తెలుసుకుంటే గొప్పగా అనిపించిందని తెలిపారు. ఐదేండ్లలోనే స్పర్శ్ హాస్పిస్‌కు మంచి భవనం రావడం సంతోషకరమని వెల్లడించారు.

రోటరీ క్లబ్ చేసే ఆరోగ్య కార్యక్రమాలకు ప్రభుత్వం తరపున సహకారం ఉంటుందని చెప్పారు. స్పర్శ్ హాస్పిస్‌కు నీటి బిల్లు, విద్యుత్ బిల్లు, ఆస్తిపన్ను రద్దుచేస్తామని హామీ ఇచ్చారు. మహాకవి శ్రీశ్రీ అన్నట్లు స్వతంత్ర దేశంలో చావు కూడా పెళ్లిలాంటిదేనని పేర్కొన్నారు. ప్రభుత్వమే అన్ని చేయాలంటే కుదరదని, ప్రైవేటు సంస్థలతో కూడా ప్రభుత్వ భాగస్వామ్యం ఉంటుందని స్పష్టం చేశారు. హైదరాబాద్‌లో వర్షం పడితే ట్రాఫిక్ జామ్‌కు తానొక్కడినే బాధ్యుడిని కాదన్నారు.

అవసాన దశలో చేసే సేవే నిజమైనది..

ప్రపంచంలో అనేక రకాల సేవలు ఉంటాయని, మనిషికి అవసాన దశలో చేసే సేవే నిజమైన సేవ అని శాంతా బయోటెక్ చైర్మన్ వరప్రసాద్ రెడ్డి అన్నారు. మనిషికి చివరి దశలో ఆత్మీయ స్పర్శ, పలకరింపు కావాలన్నారు. చివరి మజిలీలో సేవలు అందిస్తున్న వైద్యులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

తాలిబన్ల ప్రభుత్వ ఏర్పాటు రెండోసారి వాయిదా..

కాబూల్, సెప్టెంబర్ 4:: ఆఫ్ఘనిస్థాన్‌ను మరోసారి పూర్తిగా తమ ఆధీనంలోకి తెచ్చుకున్న తాలిబన్లు ప్రభుత్వ ఏర్పాటులో వెనుకడుగు వేస్తున్నారు. ఈ ప్రక్రియను ఇప్పటి వరకు రెండు సార్లు వాయిదా వేశారు. తొలుత శుక్రవారం ప్రార్థనల అనంతరం గ్రూప్ సహ వ్యవస్థాపకుడు ముల్లా అబ్దుల్ ఘనీ బారదార్ సుప్రీం కమాండర్‌గా కొత్త ప్రభుత్వాన్ని ప్రకటిస్తామని తాలిబన్ తెలిపింది. అయితే ఇది శనివారానికి వాయిదా పడింది. కాగా, కొత్త ప్రభుత్వం, కేబినెట్ మంత్రులను మరో రెండు మూడు రోజుల్లో ప్రకటిస్తామని తాలిబన్ ప్రతినిధి జబివుల్లా ముజాహిద్ శనివారం తెలిపారు. ప్రభుత్వ ఏర్పాటులో జరుగుతున్న జాప్యంపై ఆయన ఎలాంటి కారణం చెప్పలేదు.

మరోవైపు అంతర్జాతీయ సమాజానికి ఆమోదయోగ్యమైన సమగ్ర పరిపాలనను రూపొందించడంపై తాలిబన్లు మల్లగుల్లాలు పడుతున్నట్లు తెలుస్తున్నది. ఈ నేపథ్యంలో ప్రభుత్వ ఏర్పాటుకు వివిధ గ్రూపులతో చర్చల కోసం ఒక కమిటీని కూడా నియమించారు. 'తాలిబాన్లు తమంతట తాముగా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయవచ్చు. కానీ వారు ఇప్పుడు అన్ని పార్టీలు, సమూహాలు, సమాజంలోని వర్గాలకు సరైన ప్రాతినిధ్యం ఉండే పరిపాలనపై దృష్టిసారించారు' అని కమిటీ సభ్యుడు, కాబూల్ సెక్యూరిటీ ఇంఛార్జ్ ఖలీల్ హక్కానీ తెలిపారు.

'ఆఫ్ఘన్ ప్రజలకు భద్రత కల్పించే సామర్థ్యం తాలిబన్లకు ఉన్నది. కానీ, ఒక క్రియాత్మక ప్రభుత్వాన్ని నడపడానికి యువత, విద్యావంతులైన ఆఫ్ఘన్‌ల ప్రాతినిధ్యం, సహకారం అవసరం. కాలం చెల్లిన రాజకీయ నాయకులు అని పిలిచే వారిని పూర్తిగా పక్కన పెట్టాలి. తద్వారా సంకీర్ణ ప్రభుత్వం విఫల అనుభవం పునరావృతం కాకూడదు' అని ఖలీల్ హక్కానీ ట్వీట్ చేశారు. మాజీ ప్రధాని గుల్బుద్దీన్ హెక్‌మత్యార్, పదవీచ్యుతుడైన ఆఫ్ఘన్ అధ్యక్షుడు అష్రఫ్ ఘనీ సోదరుడు హమ్మత్ ఘనీ అహ్మద్‌జాయ్‌కు ప్రభుత్వంలో ప్రాతినిధ్యం ఉంటుందని ఆయన పేర్కొన్నారు.

కాగా, పంజ్‌షీర్‌లో ప్రతిఘటనా దళాల ప్రతినిధులలతో తాలిబన్ల చర్చలు విఫలమయ్యాయి. దీంతో తాలిబన్లపై పోరాటాన్ని రెబల్ దళాలు తీవ్రం చేశాయి. తాలిబన్ ప్రభుత్వ ఏర్పాటులో ఆలస్యానికి ఇది కూడా ఒక కారణం కావచ్చని తెలుస్తున్నది.

భౌగోళిక, సముద్ర సరిహద్దుల్లో కట్టుదిట్టమైన భద్రత : అమిత్ షా

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 4: భౌగోళిక, సముద్ర సరిహద్దుల్లో భద్రత పట్ల అజాగ్రత్తగా వ్యవహరించరాదని కేంద్ర హోం మంత్రి అమిత్ షా అన్నారు. దేశంలో ప్రజాస్వామ్యం పురోగతి సాధించాలంటే ప్రజలకు భద్రత తప్పనిసరి అని తెలిపారు. బ్యూరో ఆఫ్ పోలీస్ రీసెర్చ్ అండ్ డెవలప్ మెంట్ (బీపీఆర్ అండ్ డీ) 51వ వ్యవస్థాపక దినోత్సవాల సందర్భంగా శనివారం న్యూఢిల్లీలో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు.

భౌగోళిక, సముద్ర సరిహద్దులు సురక్షితంగా ఉండాలని, ఈ విషయంలో ఎటువంటి ఉదాసీనత పనికిరాదని చెప్పారు. భద్రత కట్టుదిట్టంగా ఉంటే ప్రజాస్వామ్యం అభివృద్ధి చెందుతుం దన్నారు. శాంతిభద్రతల నిర్వహణ కోసం పోలీసు వ్యవస్థలను అనుసంధానం చేయడంలో బీపీఆర్ అండ్ డీ అత్యంత కీలక పాత్ర పోషించిందన్నారు.

ప్రభుత్వ ఉద్యోగులందరిలోనూ పోలీసులు చేసే పని చాలా కఠినమైనది చెప్పారు. అటువంటి పోలీసు వ్యవస్థ ప్రతిష్ఠను ప్రజల్లో మెరుగుపరచవలసిన అవసరం ఉందన్నారు. ప్రజాస్వామ్యం విజయవంతం కావడంలో బీట్ కానిస్టేబుళ్ళు చాలా ముఖ్యమైన పాత్రను పోషిస్తున్నారని ప్రశంసించారు. పోలీసు వ్యవస్థలో ఉద్యోగులు సెలవులు తీసుకోరన్నారు. దీపావళి, రక్షా బంధన్ వంటి అనేక పండుగలనాడు సైతం సెలవులు తీసుకోరన్నారు. పోలీసు వ్యవస్థ ప్రతిష్ఠను మసకబార్చే ప్రయత్నాలు జరుగుతున్నాయని, ఇలా ఎందుకు జరుగుతోందో తనకు తెలియదని చెప్పారు.

కొన్ని సంఘటనలను అతిగా చూపిస్తూ ప్రచారం చేస్తున్నారని, మరికొన్ని మంచి సంఘటనలకు స్థానం ఇవ్వడం లేదన్నారు. యావత్తు ప్రభుత్వ వ్యవస్థలోనూ అత్యంత కష్టమైన పనిని పోలీసులు నిర్వహిస్తున్నారని చెప్పారు.

ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలోని ప్రభుత్వం ఏర్పడిన తర్వాత దాదాపు 3,700 మంది నక్సలైట్లు లొంగిపోయారని చెప్పారు. వారిని ప్రధాన జీవన స్రవంతిలోకి తెస్తామన్నారు. బీపీఆర్ అండ్ డీ ప్రస్తుత పరిణామాలకు అనుగుణంగా మారాలన్నారు. అవసరానికి తగినట్లుగా మారే వ్యవస్థలకు మంచి పేరు వస్తుందని, ఆకర్షణ కలుగుతుందని చెప్పారు. బీపీఆర్ అండ్ డీ లేకపోతే మంచి పోలీసింగ్‌ను ఆశించలేమని తాను ఓసారి ఇక్కడి సందర్శకుల పుస్తకంలో రాశానని గుర్తు చేసుకున్నారు.

స్వరాష్ట్రంలో రైతన్నలకు స్వర్ణయుగం : జడ్పీ చైర్మన్ లింగాల కమల్‌రాజ్

హైదరాబాద్ , సెప్టెంబర్ 4:దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా సీఎం కేసీఆర్ సారధ్యంలో తెలంగాణ రాష్ట్రంలో రైతన్నలు తలెత్తుకొని జీవిస్తున్నారని, రాష్ట్రంలో రైతులకు స్వర్ణయుగం నడుస్తోందని జడ్పీచైర్మన్ లింగాల కమల్‌రాజ్ అన్నారు. చింతకాని సోసైటీ కార్యాలయ ఆవరణలో నూతనంగా రూ.65లక్షలతో నిర్మించనున్న గిడ్డంగికు శంఖుస్థాపన చేశారు. సోసైటీ చైర్మన్ కొండపల్లి శేఖర్‌రెడ్డి అధ్యక్షతన పీఏసీఎస్‌లో ఏర్పాటు చేసిన సభలో వారు మాట్లాడుతూ ఒక రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే కేవలం పరిశ్రమల స్థాపన ద్వారా మాత్రమే రాష్ట్రం అభివృద్ధి చెందిందని కేంద్రం, పలు స్వచ్ఛంధ సంస్థలు సర్టిఫికెట్ ఇవ్వడం షరామామూలే కాని ఎన్నెన్నో కలలు, ఆకాంక్షల నడుమ కేంద్రంపై పోరాడి తెచ్చుకున్న ఆశల తెలంగాణలో సీఎం కేసీఆర్ నేతృత్వంలో పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలతో దేశంలో నంబర్ వన్ స్థానంలో దూసుకుపోవడమే కాక వినూత్నంగా వ్యవసాయానికి ప్రాధాన్యత నివ్వడం ద్వారా రాష్ట్రంలో సబ్బండ వర్గాలు ఫుల్ జోష్‌తో ఉన్నాయన్నారు.

ప్రతిపక్షాలు సైతం ముక్కున వేలు వేసుకోనే విధంగా రైతు సంక్షేమ పథకాలు అమలు చేయడం కేవలం కేసీఆర్‌కు మాత్రమే సాధ్యమని, ప్రతిపక్షాల విమర్శలకు, ధర్నాలకు, రాస్తారోకోలకు ఎంతమాత్రం చోటివ్వకుండా ఉండడం కేసీఆర్ పరిపాలన దక్షత మార్కు నిదర్శనమని వారు కొనియాడారు. అనంతరం సోసైటీ చైర్మన్ ఆధ్వర్యంలో ముగ్గురు చైర్మన్‌లను ఘనంగా సన్మానించారు. ఇదే ఆవరణలో హరితహరం కార్యక్రమంలో భాగంగా పలు మొక్కలు నాటారు.

ఈ కార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ కూరాకుల నాగభూషణం, రాష్ట్రవిత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ కొండబాల కోటేశ్వరరావు, రైతుసమన్వయసమితి సభ్యులు కిలారు మనోహర్, పెంట్యాల పుల్లయ్య, మంకెన రమేశ్, తహసీల్దార్ తిరుమలాచారి, ఎంపీడీవో రవికుమార్, జడ్పీటీసీ పర్చగాని తిరుపతి కిశోర్, ఎంపీపీ కోపూరి పూర్ణయ్య, వైస్ఎంపీపీ గురజాల హనుమంతరావు, సర్పంచ్‌లు బండి సుభద్ర, కాళంగి లలిత, చాట్ల సురేశ్, కాండ్ర పిచ్చయ్య, టీఆర్ఎస్ ప

మనోమందిరంలో మేధో విత్తులు నాటిగల జ్ఞాని ఉపాధ్యాయుడే

(05 సెప్టెంబర్ 'జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం' సందర్భంగా)

స్వతంత్ర భారతి తొలి ఉపరాష్ట్రపతి, ద్వితీయ రాష్ట్రపతి, అపర మేధావి, సామాజిక శాస్త్రవేత్త, తత్వవేత్త, ఆదర్శ ఉపాధ్యాయుడు సర్వేపల్లి రాధాకృష్ణన్ జన్మదినాన్ని పురస్కరించుకొని 05 సెప్టెంబర్న దేశవ్యాప్తంగా "జాతీయ ఉపాధ్యాయ దినోత్సవాన్ని" పండుగలా వాడవాడలా, అన్ని విద్యాలయాల్లో ఘనంగా నిర్వహించుకుంటున్నాం. మట్టిని మాణిక్యంగా, మనిషిని మహామనీషిగా, వ్యక్తిలో వ్యక్తిత్వ వెలుగులు నింపుతూ, నిరక్షరాస్యుడిలో అక్షర విత్తులు నాటుతూ, రేపటి తరాన్ని నిర్మించే మహాయజ్ఞంలో ప్రధాన భూమికను నిర్వహించేది ఉపాధ్యాయుడు ఒక్కడే. భవిష్యత్ తరం నిర్మాణంలో, దేశ సమగ్రాభివృద్ధిలో గురువు పాత్ర అనిర్వచనీయం. భారతీయ సంస్కృతిలో గురువు మూల స్తంభంగా నిలబడి ఉన్నాడు. జగన్నాథుడు శ్రీ కృష్ణుడు, సకల గుణ సంపన్నుడు శ్రీ రాముడు కూడా గురువు చెక్కిన అపురూప భగవత్ రూపాలే. సన్మార్గాన్ని చూపే దీపస్తంభం, రాతిని నాతిగ మార్చగల నేర్పు, ప్రతి ప్రశ్నకు సమాధానం, విజ్ఞాన వితరణశీలి, జ్ఞాన బోధకుడు, వివేక జ్యోతి, నిస్వార్థ అక్షర కర్షకుడు, సమాజ క్షేత్రంలో విలువల విత్తులు నాటే అనంత విజ్ఞాన మేధోసంపన్నుడు అయిన ఉపాధ్యాయుడు సమాజ నిర్మాతగా అద్వితీయ సేవలను అందిస్తున్నాడు. గురువును గౌరవించని సమాజం నరక సమానం. గురు బోధనలు వినని తనువు వింత జంతువే. గురువును నమ్మని శిష్యుడు నిరక్షరాస్యుడు. గురువు పాఠాల బోధకుడు మాత్రమే కాదు సన్మార్గాన్ని చూపగల మార్గదర్శి.

05 సెప్టెంబర్ 1888న తిరుత్తని, ఆంధ్రప్రదేశ్‌లో బ్రాహ్మణ మధ్య తరగతి కుటుంబంలో జన్మించిన రాధాకృష్ణన్ విద్యాభ్యాసం తిరుపతి, వెల్లూర్‌లలో కొనసాగింది. చెన్నైలో ఫిలాసఫీలో పిజీ చేశారు. చెన్నై, కలకత్తా, మైసూర్‌లలో ఆచార్యుడిగా విశిష్ట సేవలు అందించారు. భారతీయ తత్వాన్ని విశ్వ వ్యాప్తం చేయుటలో సఫలీకృతులైనారు. ఆంధ్ర, బెనారస్ విశ్వవిద్యాలయాలకు ఉపకులపతిగా సేవలను అందించారు. తన జన్మదినాన్ని పురస్కరించుకొని 05 సెప్టెంబర్ 1962 నుంచి దేశవ్యాప్తంగా 'జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం' జరుపుకుంటున్నాం. అత్యంత ప్రతిభాశాలి అయిన రాధాకృష్ణన్ పేరును 16 సార్లు లిటరేచర్‌లో, 11 సార్లు నోబెల్ శాంతి బహుమతికి నామినేట్ చేయడం జరిగింది. యునెస్కో బోర్డుకు చైర్మన్‌గా పని చేశారు. గౌతమ బుద్ధ, రవీంద్రనాథ్ ఠాగోర్ తత్వాలపై మాత్రమే కాకుండా సమకాలీన ఫిలాసఫీలో పలు రచనలు చేసి ప్రపంచ దేశాలను ఆశ్చర్య చకితులను చేశారు. 16 ఏప్రిల్ 1975న తుది శ్వాస విడిచిన రాధాకృష్ణన్ సదా గురువులకు, విద్యార్థులకు ఆదర్శ ఉపాధ్యాయుడే.

మానవ సమాజ ఉద్ధరణ మహాయజ్ఞంలో ప్రథమ స్థానం గురువుదే. పేదరికం, అధిక జనాభా, అనారోగ్యాలు, ఆకలి చావులు, నిరుద్యోగం లాంటి సమస్యలకు సమాధానం విద్యాధిక సమాజ నిర్మాణమే. విద్య సమపార్జనలో ఉపాధ్యాయుడే కేంద్రబింధువు. లేత విద్యార్థి శారీరక, మానసిక ఎదుగుదల బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించగలిగేది గురువు మాత్రమే. ఆధునిక సమాజంలో విలువలు, ప్రాధాన్యతలు మారుతున్నాయి. ఉపాధ్యాయుల అంకితభావంలో కూడా మార్పు కనిపిస్తున్నది. ఉపాధ్యాయ వృతి వెలకట్టలేనిది, అత్యంత పవిత్రమైంది. నేటి ఉపాధ్యాయుడి నిర్లక్ష్యం రేపటి సమాజ అశాంతికి కారణం అవుతుంది. బోధన వృత్తి కాదు, అదో పవిత్ర బాధ్యత అని గురువులు గుర్తెరుగాలి. చురుకైన, అత్యాధునిక, సృజనశీల, వినూత్న, మేధో వికసిత సమాజ నాయకులను తయారు చేయగలిగే సామర్థ్యం ఉపాధ్యాయుడి సొంతం. అసంఘటిత మానవ వనరులను సంఘటిత, సదాలోచనల శాస్త్రసాంకేతిక నిపుణులుగా తీర్చిదిద్దగల నేర్పరి గురువు మాత్రమే. నేటి సమాజ ఉపాధ్యాయుల్లో కూడా వ్యాపార ధోరణి కనబడుతోంది. పాఠశాలలో బెల్, బిల్ సంస్కృతి పెరుగుతోంది. చదువు సంస్కృతిని, సాంప్రదాయాలను, మానవీయ విలువలను పెంపొందించాలి. పుస్తకంలోని పాఠాల బోధనతో పాటు జీవన నైపుణ్యాలను, జీవించే కళను నేర్పించగలగాలి. పాఠ్యాంశాల్లో పట్టు, సుక్ష్మ గ్రాహకశక్తి, అనువర్తిత పరిజ్ఞానం, సంక్షోభాలను అధిగమించగల నేర్పు లాంటి పలు అంశాలను అందించగలిగిన వారే అసలైన గురువులు అవుతారు. గురు శిష్య పరంపర ఆరోగ్యంగా, బలంగా కొనసాగితేనే సమాజోద్ధరణ సుసాధ్యం అవుతుంది. నేటి ప్రభుత్వాలు, రాజకీయ వ్యవస్థలు ఉపాధ్యాయులను సాధారణ ఉద్యోగులుగానే చూస్తున్నారు. గురువుకు ఇవ్వాల్సిన కనీస గౌరవాలు పలుచబడుతున్నాయి. గురువును నిర్లక్ష్యం చేస్తే రేపటి తరం శిక్షను అనుభవిస్తుంది.

'గురు సాక్ష్యాత్ పరంబ్రహ్మ' అనే నానుడి మన నరనరాల్లో జీర్ణించుకు పోవాలి. గురువులో దైవాన్ని చూడగలిగే విద్యార్థులు రేపటి సమాజంలో పూజ్యనీయులు అవుతారు. కోవిడ్-19 కల్లోలంలో విద్యావ్యవస్థ చిన్నాభిన్నం అయ్యింది. ఆన్‌లైన్ క్లాసులతోనే సెలబస్ అయిపోయిందని అనిపిస్తున్నారు, ప్రభుత్వాలు పరీక్షలు లేకుండానే పాసు చేస్తున్నారు. దీనితో నేటి విద్యార్థులు కనీసం రెండేండ్లు వెనక్కి నెట్టబడ్డారు. కరోనా ప్రభావం రాబోయే తరానికి అశనిపాతంగా మారింది. పరీక్షలో పాస్ కావడానికే కాదు, పరిపూర్ణ వ్యక్తిగా ఎదగడానికి చదువులు ఉపకరించాలి. విలువలు బోధించని విద్య సుగంధమే లేని ప్లాస్టిక్ మల్లెపువ్వు లాంటిది. 'మె?క్కె వంగనిది మానై వంగునా' అను నానుడిని నిరంతరం గుర్తుంచుకోవాలి. బాల్యం నుంచే చదువు, సంస్కారాలు నూరి పోయాలి. బాధ్యతగల రేపటి పౌరులను తయారు చేసే కేంద్రాలుగా విద్యాలయాలు పూజ్యనీయ క్షేత్రాలుగా నిలబడాలి. జ్ఞాన భాండాగారం, ప్రేరణామూర్తి, ప్రేమ చెలిమె, స్నేహ హస్తం, సంస్కర్త, బోధకుడు, మెంటర్, గైడ్, వివేక సంపన్నుడు, విజ్ఞాన గని, శాంత సముద్రుడు, ఫెసిలిటేటర్, డిమానిస్ట్రేటర్, నైపుణ్య ఊట, నాయకత్వ బాట, తడబడినపుడు ఊతకర్ర, సదా స్మరణీయుడు, నిత్య విద్యార్థి అయిన గురువును మన మనోమందిరాల్లో స్థాపించుకొని సన్మార్గంలో నడుద్దాం, విజ్ఞాన సమాజానికి దిశ నిర్దేశనం చేద్దాం.

- డా॥ బుర్ర మధుసూదన్ రెడ్డి
99497 00037

ముస్తాబైన ఖైరతాబాద్ వినాయకుడు

హైదరాబాద్ , సెప్టెంబర్ 4:వినాయక చవితి పండుగ వస్తుందంటే అందరి మదిలో ముందుగా మెదిలేది ఖైరతాబాద్ బొజ్జ వినాయకుడే. గణేష్ చతుర్థి కోసం భాగ్యనగరం ముస్తాబవుతుంది. భారీ ఆకారంలో దర్శనం ఇచ్చే ఖైరతాబాద్ గణపతికి హైదరాబాద్‌లోనే కాకుండా రెండు తెలుగు రాష్ట్రాల్లోనూ ప్రత్యేక గుర్తింపు ఉంది. పండుగకు వారం రోజుల ముందే ఖైరతాబాద్ గణేష్ విగ్రహ తయారీ పూర్తౌంది. విగ్రహ తయారీలో చివరి ఘట్టమైన కళ్లు అద్దకాన్ని కళాకారులు పూర్తి చేశారు. ఖైరతాబాద్ వినాయకుడు భక్తులకు దర్శనం ఇవ్వనున్నారు. వారం రోజుల ముందుగా ఖైరతాబాద్ గణేషుడు దర్శనం ఇస్తున్నారు. గత ఏడాది కరోనా కారణంగా కేవలం 11 అడుగుల ఎత్తుకే పరిమితమైన ఈ గణపయ్యను ఈసారి భక్తుల కోరిక మేరకు 40 అడుగుల ఎత్తుతో తయారు చేశారు.

ప్రతి సంవత్సరం 11 రోజుల పాటు ఖైరతాబాద్‌లో ఓ పుణ్యక్షేత్రంగా మారుతుంది. లక్షలాది మంది భక్తులు గణపతి దర్శనార్థం ఇక్కడకు వస్తుంటారు. ఖైరతాబాద్ గణనాథుడు ఈ ఏడాది 12 తలలు, 24 చేతులు, ఆరు సర్పాలు, సప్తాశ్వాలతో కూడిన సూర్యరథంపై గణనాథుడు కొలువుకానున్నాడు. ఈ విగ్రహాన్ని 40 అడుగుల ఎత్తు, 28 అడుగుల వెడల్పుతో తీర్చిదిద్దారు. అలాగే వినాయకుడి కుడి వైపున మహా విష్ణువు, ఏకాదశి దేవి.. ఎడమ వైపున బ్రహ్మ, విష్ణు, మహేశ సమేత దుర్గాదేవి ఉండనున్నారు. ఒక్కో తలకు ఒక్కో రకమైన రంగుతో గణనాథుడు రూపుదిద్దుకున్నాడు. ప్రతి ఏడాది ఏదో ఒక ప్రత్యేకతను చాటే ఖైరతాబాద్ విఘ్నేషుడు ద్వాదశాదిత్య మహా గణపతిగా కొలువుదీరనున్నాడు. ఇక విగ్రహ తయారీ కోసం వివిధ రాష్ట్రాల నుంచి 150 మంది కళాకారులు మూడు నెలల పాటు రాత్రుంబవళు శ్రమించారు. ఈ మహా గణపతిని దర్శించుకోవడానికి వివిధ ప్రాంతాల నుంచి లక్షలాది మంది భక్తులు తరలి వస్తారు. ఈ రూపంలో వినాయకుణ్ని కొలిస్తే సకాలంలో వర్షాలు పడటంతోపాటు, తాము అనుకున్న కోరికలు నెరవేరతాయని అందరూ భావిస్తారు.

పెండింగ్ చలాన్లకు 50 శాతం రాయితీ నిజమేనా?

హైదరాబాద్ , సెప్టెంబర్ 4:దసరా పండగ సందర్భంగా 50 శాతం రాయితీతో పెండింగ్ చలాన్లు చెల్లించేందుకు ట్రాఫిక్ పోలీసులు అవకాశం కల్పించారన్న వార్త సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. అయితే, ఫేక్ న్యూస్ అని పోలీసులు స్పష్టం చేశారు. వివరాల్లోకి వెళ్లితే.. ట్రాఫిక్ నిబంధనల్ని ఉల్లంఘించిన వాహనదారులకు ట్రాఫిక్ పోలీసులు ఈ చలాన్లు పంపిస్తున్నారు. ఇలా హైదరాబాద్ నగర వ్యాప్తంగా చాలా వాహనాలనపై పదుల సంఖ్యలో చలాన్లు, రూ. వేలల్లో జరిమానాలు ఉంటున్నాయి.

ఈ క్రమంలో చాలా మంది ట్రాఫిక్ పోలీసుల నుంచి తప్పించుకొని తిరుగుతున్నారు. ఇలాంటి పరిస్థితికి చెక్ పెట్టడానికి ప్రభుత్వం దసరా పండగ సందర్భంగా ప్రత్యేక ఆఫర్ ప్రకటించింది. 50 శాతం రాయితీతో పెండింగ్ చలాన్లు చెల్లించే సౌకర్యాన్ని కల్పిస్తోంది. అక్టోబర్ 4 నుంచి 7వ తేదీ వరకు గోషామహల్ స్టేడియంలో నిర్వహించే 'ప్రత్యేక లోక్ అదాలత్' ద్వారా చలాన్ల మొత్తాలను చెల్లించేందుకు అవకాశం ఉందని వార్త సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతోంది.

దీనిపై స్పందించిన హైదరాబాద్ పోలీసులు? అందంతా ఫేక్ న్యూస్ అని తేల్చారు. సోషల్ మీడియలో జరుగుతున్నట్లు తాము ఎలాంటి రాయితీ ప్రకటించ లేదని స్పష్టం చేశారు. ప్రజలు ఇలాంటి వదంతులు నమ్మొద్దని పోలీసులు సూచించారు.

24 లక్షల మంది పన్ను చెల్లింపుదారులకు రిఫండ్స్ జారీ చేసిన ఆదాయ పన్ను శాఖ

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 4: ఈ ఏడాది ఏప్రిల్ 1 నుంచి ఆగస్ట్ 30 మధ్య 23.99 లక్షల మంది పన్ను చెల్లింపుదారులకు కేంద్ర ప్రత్యక్ష పన్నుల బోర్డు (సీబీడీటీ) రూ 67,401 కోట్ల విలువైన రిఫండ్స్ జారీ చేసిందని ఆదాయ పన్ను శాఖ శనివారం వెల్లడించింది. వీటిలో రూ 16,373 కోట్లు ఐటీ రిఫండ్లు కాగా, రూ 51,029 కోట్లు కార్పొరేట్ పన్ను రిఫండ్లు ఉన్నాయని తెలిపింది.

ఐటీ శాఖ న్యూ ఈ ఫైలింగ్ పోర్టల్‌తో పన్ను చెల్లింపుదారులు పలు ఇబ్బందులు ఎదుర్కొన్న క్రమంలో ఈస్థాయిలో రిఫండ్లు జారీ కావడం ఊరట కలిగిస్తోంది. ఈ ఫైలింగ్ పోర్టల్‌లో సమస్యలతో పలువురు పన్ను చెల్లింపుదారులు ఇప్పటివరకూ తమ ఐటీ రిటన్సను సమర్పించలేదు. సాధారణంగా ఐటీ రిటన్ దాఖలు చేసిన పదిరోజుల్లోగా రిఫండ్స్‌ను జారీ చేస్తారు. ఇక ఇప్పటివరకూ మీకు రిఫండ్ రాకుంటే ఐటీ శాఖ వెబ్‌సైట్ తినిఇనీఎవబిజీలీతినిటతిజీ.ణనీల.తినిలో మీ రిఫండ్ స్టేటస్‌ను చెక్ చేసుకోవచ్చు.

అందరినీ బ్యాంకింగ్ సేవల పరిధిలోకి తెచ్చే దిశలో ప్రధాన మంత్రి జన్‌ధన్ యోజన విజయవంతమవుతోంది: బ్యాంకింగ్ నిపుణులు

పిఎమ్‌జెడివై 7వ వార్షికోత్సవం సందర్భంగా వెబినార్ నిర్వహించిన పిఐబి

హైదరాబాద్ , సెప్టెంబర్ 4:అందరినీ బ్యాంకింగ్ సేవల పరిధిలోకి తెచ్చే దిశలో ప్రధాన మంత్రి జన్‌ధన్ యోజన (పిఎమ్‌జెడివై) విజయవంతమవుతోందని బ్యాంకింగ్ నిపుణులు అభిప్రాయపడ్డారు. 'ప్రధాన మంత్రి జన్‌ధన్ యోజన (పిఎమ్‌జెడివై)' ప్రారంభించి 7 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా కేంద్ర సమాచార ప్రసార మంత్రిత్వ శాఖ కు చెందిన పత్రికా సమాచార కార్యాలయం (పిఐబి) నిర్వహించిన వెబినార్ లో బ్యాంకింగ్ నిపుణులు మాట్లాడుతూ, కోవిడ్ మహమ్మారి సమయంలో పేదలు నేరుగా ప్రభుత్వ సాయాన్ని పొందడంలో జన్‌ధన్ ఖాతాలు ఎంతగానో దోహదపడ్డాయని అన్నారు. స్టేట్ బ్యాంక్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ రూరల్ డెవలెప్‌మెంట్ జనరల్ మేనేజర్ శ్రీ రామ్ నారాయణ్ బోగా ఈ వెబినార్ లో ప్రసంగిస్తూ, ఆధార్, మొబైల్ నెంబర్ లతో అనుసంధానించిన జన్‌ధన్ ఖాతాల ద్వారా ప్రభుత్వ సహాయాన్ని అసలైన లబ్ధిదారులకు అందించడమే గాక, మధ్యవర్తుల ప్రమేయం లేకుండా చేయగలిగామన్నారు. జన్‌ధన్ ఖాతా కలిగిన వారికి 'ముద్ర యోజన' ద్వారా ఎలాంటి హామీ లేని రుణాలను అందించడమేగాక, ఓవర్ డ్రాఫ్ట్ సదుపాయం, జీవిత బీమా, ప్రమాద బీమా సదుపాయాలను అందిస్తున్నామన్నారు. దేశంలో 43 కోట్లకు పైగా జన్‌ధన్ ఖాతాలు ప్రారంభించగా, ఇందులో 55 శాతానికి పైగా ఖాతాలు మహిళలవేనని శ్రీ రామ్ నారాయణ్ తెలిపారు.

దేశంలో ఇంకా అర్హత కలిగిన 11 కోట్ల మంది జన్‌ధన్ ఖాతాలను ప్రారంభించాల్సి ఉందని అంటూ, ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో వీరందరికీ బ్యాంకింగ్ సేవలు అందించడానికి ప్రయత్నిస్తున్నామన్నారు. జన్‌ధన్ ఖాతా కలిగిన వారికి 'ప్రధాన మంత్రి జీవన జ్యోతి బీమా యోజన', 'ప్రధాన మంత్రి సురక్షా బీమా యోజన', 'అటల్ పెన్షన్ యోజన' గురించి ఆయన వివరించారు.

తెలంగాణ గ్రామీణ బ్యాంక్ చైర్మన్ శ్రీ వి. అరవింద్ ఈ వెబినార్ లో ప్రసంగిస్తూ, తమ బ్యాంకులో 14 లక్షల జన్‌ధన్ ఖాతాలు ఉండగా, అందులో 8 లక్షలకు పైగా ఖాతాలు మహిళలవేనని చెప్పారు. తమ బ్యాంకులో 75 శాతం జన్‌ధన్ ఖాతాలను ఆధార్‌తో అనుసంధానించామని చెప్పారు. ఒక డాష్ బోర్డు ద్వారా ఖాతాలను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ జన్‌ధన్ ఖాతా కలిగిన ప్రతి వ్యక్తికి 'ప్రధాన మంత్రి సురక్షా యోజన, ప్రధాన మంత్రి బీమా యోజన' సదుపాయం కల్పించడానికి ప్రయత్నిస్తున్నామని చెప్పారు. ఇటీవల విద్యుద్ఘాతంతో మరణించిన ఒక జన్‌ధాన్ ఖాతాదారుడికి 'పిఎమ్ సురక్షా యోజన' ద్వారా మరణించిన 48 గంటల్లోనే ఆయన సంబంధీకులకు 2 లక్షల రూపాయల మొత్తాన్ని అందించామన్నారు.

ఆంధ్ర ప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్ చైర్మన్ శ్రీ కె. ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ, పిఎమ్ జన్‌ధన్ యోజనకు ఆరు అంశాలు మూల స్తంభాలుగా నిలుస్తున్నాయన్నారు. బ్యాంకింగ్ కరస్పాండెంట్, బ్యాంక్ మిత్రల ద్వారా.. అందరికీ బ్యాంకింగ్ సేవలు అందుబాటులో ఉంచడం, పొదుపు ఖాతాకు రూ. 10,000 ఓవర్ డ్రాఫ్ట్ సదుపాయం కల్పించడం, ఎటిఎంల వాడకాన్ని ప్రోత్సహించడం ద్వారా ఆర్థిక అక్షరాస్యతను పెంపొందించడం, రుణ ఎగవేతల సందర్భంలో బ్యాంకులకు సహాయపడటానికి వీలుగా క్రెడిట్ గ్యారంటీ ఫండ్ ఏర్పాటుచేయడం, ఖాతాదారులకు బీమా సదుపాయం కల్పించడం, అసంఘటిత రంగంలోని వారికి పెన్షన్ సదుపాయం కల్పిస్తున్నామని చెప్పారు. తమ బ్యాంకులో 16 లక్షల జన్‌ధన్ ఖాతాలు ఉండగా, అందులో మూడింట రెండు వంతుల ఖాతాలు మహిళలవేనని చెప్పారు.

జీరో మాస్ కార్పొరేట్ బిసి డైరక్టర్ శ్రీ లోక్‌నాథ్ పాండా మాట్లాడుతూ, తమ సంస్థ పది వేల అవుట్‌లెట్‌ల ద్వారా దేశంలోని మారుమూల ప్రాంతాల్లో బ్యాంకింగ్ సేవలు అందిస్తోందని చెప్పారు. పిఎంజెడివై ద్వారా బ్యాంకింగ్ సేవలను ప్రజలకు చేరువ చేయడంలో సాంకేతికత ఎంతగానో దోహదపడిందని ఆయన చెప్పారు. ఈ వెబినార్ లో పిఐబి, ఆర్ఓబి డైరక్టర్ శ్రీమతి శృతి పాటిల్ ప్రారంభోపన్యాసం చేయగా, ఎస్‌బిఐ డిప్యూటీ జనరల్ మేనేజర్ శ్రీ మోహన్ దాస్ వక్తలను పరిచయం చేశారు.

ఘనంగా సి-డాట్ 38వ వ్యవస్థాపక దినోత్సవం

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 4:భారత ప్రభుత్వ కమ్యూనికేషన్ మంత్రిత్వ శాఖ టెలికమ్యూనికేషన్స్ విభాగం ప్రధాన టెలికాం పరిశోధన అభివృద్ధి కేంద్రమైన, సెంటర్ ఫర్ డెవలప్‌మెంట్ ఆఫ్ టెలిమాటిక్స్ (సి-డాట్) నిన్న తన 38 వ వ్యవస్థాపక దినోత్సవాన్ని జరుపుకుంది.

వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా సి-డాట్ టెలికాం, ఐసిటి రంగాలలో నూతనంగా అభివృద్ధి చెందిన అంశాలపై సదస్సులు, సెమినార్లను నిర్వహించింది. కోవిడ్ ను దృష్టిలో ఉంచుకుని ఈ ఏడాది తన వ్యవస్థాపక దినోత్సవాన్ని సి-డాట్ వర్చువల్ విధానంలో నిర్వహించింది. ఈ సందర్భంగా సి-డాట్ నిర్వహించిన జీబీ మిమాంసి లెక్చర్ సిరీస్ 2021 లో వివిధ దేశాలకు చెందిన పలువురు నిపుణులు, టెలికాం అనుభవజ్ఞులు మరియు విద్యావేత్తలు పాల్గొని తమ అనుభవాలను వివరించి భవిష్యత్ టెలికాం పరిజ్ఞానం ఈ విధంగా ఉంటుందన్న అంశంపై ప్రసంగించారు. సాంకేతిక సదస్సును భారత ప్రభుత్వం డిజిటల్ కమ్యూనికేషన్స్ కమిషన్ ,సెక్రటరీ (టెలికాం) శ్రీ అన్షు ప్రకాష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడిన శ్రీ ప్రకాష్ బిఎన్ఎన్ఎల్ నెట్‌వర్క్‌లో 5జి ఎల్టీఈ కోర్ విజయవంతం అయ్యేలా చూడడానికి సి-డాట్ నిపుణులు కృషి చేయాలని సూచించారు. స్వదేశంలో 5జి, ఎన్ఎన్ఏ, ఎన్ఏ ను అభివృద్ధి చేయడానికి ఇదే సరైన సమయమని అన్న శ్రీ ప్రకాష్ దీనివల్ల ఆత్మ నిర్భర్ భారత్ సాధన సాధ్యమవుతుందని అన్నారు.

సమకాలీన సమస్యలను పరిష్కరించే అంశంలో స్వదేశీ పరిశోధన అభివృద్ధి అంశాలు కీలక పాత్ర పోషిస్తాయని డిజిటల్ కమ్యూనికేషన్స్ కమిషన్ సభ్యుడు (సేవలు) శ్రీ దీపక్ చతుర్వేది అన్నారు.

వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా సమర్థవంతమైన విపత్తు నిర్వహణ కోసం పాన్-ఇండియా ఇంటిగ్రేటెడ్ అలర్ట్ సిస్టమ్‌ను రూపొందించడానికి/అభివృద్ధి చేయడానికి రూపొందించిన సి-డాట్ కామన్ అలర్టింగ్ ప్రోటోకాల్ ల్యాబ్ ను ఆవిష్కరించారు. అత్యవసర పరిస్థితుల్లో ప్రమాద నోటిఫికేషన్‌లను జారీ చేసే ప్రజలను హెచ్చరించే ఈ వ్యవస్థను జాతీయ విపత్తు నిర్వహణ అథారిటీ నిర్వహిస్తుంది.

సాంకేతిక సదస్సులో వివిధ అంశాలపై నిపుణులు ప్రసంగించారు. ప్రజల రక్షణ, విపత్తు నిర్వహణలో ఐసిటి -కామన్ అలర్టింగ్ ప్రోటోకాల్ పాత్ర అనే అంశంపై బోనో కన్సల్టెంట్ శ్రీ ఎలియట్ క్రిస్టియన్ ,ఐఐటీ కాన్పూర్ ప్రొఫెసర్ సందీప్ శుక్లా స్వీయ-సార్వభౌమ గుర్తింపు అంశాలపై అవగాహన కల్పించారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్/నేచురల్ లాంగ్వేజ్ ప్రాసెసింగ్‌పై ఐఐటి పాట్నాకి చెందిన డాక్టర్ శ్రీపర్ణ సాహా, 5 జి సెక్యూరిటీ పై జాన్స్ హాప్‌కిన్స్ యూనివర్సిటీ, యుఎస్ఏ నుంచి వచ్చిన డాక్టర్ అశుతోష్ దత్తా, ఐటియు సీనియర్ సలహాదారు శ్రీ సమీర్ శర్మ ఐటియు అమలు చేస్తున్న కనెక్ట్ 2 రికవర్ పై ప్రసంగించారు.

ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటు చేస్తాం

హైదరాబాద్ , సెప్టెంబర్ 4:ముషీరాబాద్‌లో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటుకు కృషి చేస్తున్నామని ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్ అన్నారు. ఈ మేరకు శుక్రవారం ముషీరాబాద్ ప్రభుత్వ పాఠశాలను సందర్శించిన ఆయన అక్కడి పరిస్థితులను పరిశీలించారు. ముషీరాబాద్ విద్యా మండలి డిప్యూటీ ఈఓ సామ్యూల్ రాజ్, పాఠశాల ప్రధానోప్యాయులు ఎం.నరేందర్ యాదవ్‌లలో కలిసి పాఠశాల తరగతి గదుల గురించి అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా పాఠశాల ప్రాంగణంలో పేరుకుపోయిన చెత్తాచెదారాన్ని తొలగించే పనులను పరిశీలించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముషీరాబాద్ నియోజక వర్గం ప్రజల కలను నెరవేర్చేందుకు సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్‌లకు వినతి పత్రం అందజేసినట్లు తెలిపారు. ముషీరాబాద్ ప్రభుత్వ పాఠశాలను కూల్చివేసి ఆధునిక హంగులతో నూతన భవనాన్ని నిర్మించేందుకు కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ నాయకులు వంగల నర్సింగ్, పరుశురామ్, భిక్షపతి, మున్వర్ చాంద్, ఎయిర్టెల్ రాజు, కేఎం సాయి, కళ్యాణ్, ఎస్ఆర్‌డీ సంస్థ ప్రతినిధులు పార్వతి, శివరాణి, పాఠశాల సిబ్బంది దేవిడ్, రతన్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ముషీరాబాద్ డివిజన్ ఈస్ట్ ఎంసీహెచ్ క్వార్టర్స్‌లోని మల్లీ స్పోర్ట్స్ కాంప్లెక్స్‌ను శుక్రవారం స్థానిక ఎమ్మెల్యే ముఠా గోపాల్ సందర్శించి పరిశీలించారు. కాంప్లెక్స్‌లో నెలకొన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. విద్యుత్ సరఫరా నిలిపివేయడం పట్ల స్పోర్ట్స్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే విద్యుత్ సరఫరాను పునరుద్ధరించాలని ఆదేశించారు. క్రీడా భవనంలో ఆయా విభాగాల ఆటగాళ్ల కోసం అవసరమైన సౌకర్యాలు కల్పించాలని సూచించారు. టీఆర్ఎస్ పార్టీ నాయకులు ముఠా జయసింహ, ముచ్చకుర్తి ప్రభాకర్, నేత శ్రీనివాస్, మాదవ్, శ్యామ్‌సుందర్, దీన్‌దయాల్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

పారిశుధ్య కార్మికుల సేవలు వేలకట్టలేనివని ఎమ్మెల్యే ముఠా గోపాల్ అన్నారు. శుక్రవారం గాంధీనగర్‌లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే ముఠా గోపాల్, డీఎంసీ హరికృష్ణ, ఏఎంఓహెచ్ హేమలతలు పారిశుధ్య కార్మికులకు సేఫ్టీ కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ముఠా గోపాల్ మాట్లాడుతూ పారిశుధ్య కార్మికులు నిరంతరం ప్రజలకు సేవలు అందిస్తున్నారని తెలిపారు. ప్రభుత్వం వారి ఆరోగ్య భద్రతకు ప్రాధాన్యతనిస్తున్నదని పేర్కొన్నారు. ఇందులో భాగంగానే సేఫ్టీ కిట్లను అందించినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకుడు ముఠా నరేశ్, యువ నాయకుడు ముఠా జైసింహ, డివిజన్ అధ్యక్షుడు ఎర్రం శ్రీనివాస్ గుప్తా, ముచ్చకుర్తి ప్రభాకర్, పోతుల శ్రీకాంత్, పరశురాం, రాకేశ్‌కుమార్, మారిశెట్టి నర్సింగ్, ఆకుల శ్రీనివాస్, శివాసింహ, ఎస్టీ ప్రేమ్, హనుమంతు, సురేశ్, జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

బెంగాల్‌లో బీజేపీకి మళ్లీ షాక్.. బైబై చెప్పి టీఎంసీలో చేరిన మరో ఎమ్మెల్యే

కోల్‌కతా, సెప్టెంబర్ 4:: పశ్చిమబెంగాల్‌లో ప్రతిపక్ష భారతీయ జనతాపార్టీకి దెబ్బమీద దెబ్బ పడుతూనే ఉన్నాయి. ఎమ్మెల్యేలు ఒకరి తర్వాత ఒకరు బీజేపీకి షాకిస్తూ తృణమూల్ కాంగ్రెస్ తీర్థం పుచ్చుకుంటున్నారు. ఇప్పటికే ఎమ్మెల్యేలు ముకుల్ రాయ్, తన్మయ్ ఘోష్, విశ్వజిత్ దాస్‌లు బీజేపీని వీడి తృణమూల్ కాంగ్రెస్ గూటికి చేరారు. తాజాగా కలియగంజ్ నియోజకవర్గ ఎమ్మెల్యే సౌమెన్ రాయ్ కూడా బీజేపీకి బైబై చెప్పి అధికార తృణమూల్ కాంగ్రెస్ పార్టీలో చేరారు.తృణమూల్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు పార్థ చటర్జీ సమక్షంలో సౌమెన్ రాయ్ టీఎంసీ కండువా కప్పుకున్నారు. గత అసెంబ్లీ ఎన్నికలు ముగిసినప్పటి నుంచి ఇప్పటివరకు బీజేపీకి హ్యాండిచ్చి టీఎంసీలో చేరిన ఎమ్మెల్యేల సంఖ్య సౌమెన్ రాయ్‌తో కలిపి నాలుగుకు పెరిగింది. అయితే, ఈ ఎమ్మెల్యేలంతా అసెంబ్లీ ఎన్నికలకు ముందు టీఎంసీని వీడి బీజేపీలో చేరిన వారే కావడం గమనార్హం. ఇవాళ టీఎంసీలో చేరిన ఎమ్మెల్యే సౌమెన్ రాయ్.. బెంగాల్ అభివృద్ధితోపాటు, ఉత్తరబెంగాల్ అభివృద్ధి కోసమే తాను ఈ నిర్ణయం తీసుకున్నానని చెప్పారు.

పేదల ఆత్మగౌరవాన్ని పెంచేలా డబుల్ బెడ్రూం ఇండ్లు : మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి

నిర్మల్, సెప్టెంబర్ 4:: సీఎం కేసీఆర్ పేదల పక్షపాతి అని, అందుకు పేదల ఆత్మ గౌరవాన్ని పెంచేలా డబుల్ బెడ్రూం ఇండ్లు నిర్మించి ఇస్తున్నారని అటవీ,

పర్యావరణ పరిరక్షణకు గ్రీన్ ఇండియా ఛాలెంజ్ దోహదం: రాజ్ చెంగప్ప

హైదరాబాద్ , సెప్టెంబర్ 4: రాజ్యసభ సభ్యుడు జోగినిపల్లి సంతోష్ కుమార్ ప్రారంభించిన గ్రీన్ ఇండియా ఛాలెంజ్ పర్యావరణ పరిరక్షణకు ఎంతగానో దోహద పడుతుందని ఇండియా టుడే గ్రూప్ ఎడిటర్/డైరెక్టర్ రాజ్ చెంగప్ప అన్నారు. ఈ ఛాలెంజ్‌ను స్ఫూర్తిగా తీసుకున్న రాజ్ చెంగప్ప ఇండియా గేట్ సమీపంలోని పండార పార్కులో జామ మొక్కను నాటి తన వంతుగా కార్యక్రమంలో భాగస్వాములయ్యారు.

శనివారం రాజ్ చెంగప్పను ఎంపీ సంతోష్ కుమార్ మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పర్యావరణ పరిరక్షణే లక్ష్యంగా నిర్వహిస్తున్న గ్రీన్ ఇండియా ఛాలెంజ్ పై చెంగప్ప హర్షం వ్యక్తం చేశారు. ఇలాంటి కార్యక్రమాల్లో అందరూ స్వచ్ఛందంగా పాల్గొనాలని చెంగప్ప పిలుపునిచ్చారు. రాబోయే రోజుల్లో దేశమంతటా గ్రీన్ ఇండియా ఛాలెంజ్ లో భాగంగా మొక్కలు నాటేందుకు తనవంతుగా కృషి చేస్తానని ఎంపీ అన్నారు.

విజయసాయి సింహాచల దర్శనంపై వివాదం.. సంప్రోక్షణ చేయాలని డిమాండ్

అమరావతి, సెప్టెంబర్ 4:వైసీపీ ఎంపీ విజయసాయిరెడ్డి సింహాచలం శ్రీ వరాహ లక్ష్మీ నృసింహ స్వామివారి దర్శనం ఇప్పుడు వివాదాస్పదమైంది. శుక్రవారం సింహాచలంలో విజయసాయిరెడ్డికి ఆలయ అధికారులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఇది నిబంధనలకు విరుద్ధమంటూ తెలుగుదేశం పార్టీ నిరసనకు దిగింది. ఈ విషయంలో సింహాచలం దేవస్థానం అధికారులు తీరును నిరసిస్తూ శనివారం సింహాచలం తొలి పావంచ వద్ద టీడీపీ ఆధ్వర్యంలో ఆందోళన చేపట్టారు. ఈ నిరసన కార్యక్రమంలో మాజీ మంత్రి బండారు సత్యనారాయణ మూర్తి, పల్లా శ్రీనివాస్, స్థానిక టీడీపీ నేతలు పాల్గొన్నారు.

విజయసాయిరెడ్డికి పూర్ణకుంభంతో స్వాగతం పలికి దేవస్థానం అధికారులు అపచారం చేశారని టీడీపీ నేత బండారు సత్యనారాయణ మూర్తి ఆరోపించారు. దేవస్థానాన్ని వెంటనే సంప్రోక్షణ చేయాలని డిమాండ్ చేశారు. ఆలయ సంప్రదాయాలకు తిలోదకాలిచ్చిన ఈవో సూర్యకళను వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ చర్య హిందూ మనోభావాలని పూర్తిగా దెబ్బ తీసినట్లేనని ఆగ్రహం వ్యక్తం చేశారు.

మాజీ ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు మాట్లాడుతూ.. ఒక ఎంపీకి పూర్ణకుంభంతో స్వాగతం పలకడం ఆలయ సాంప్రదాయానికి పూర్తి విరుద్ధమని అన్నారు. హిందువుల మనోభావాలు దెబ్బతీసేలా వ్యవహరిస్తోన్న ఈవోపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. విశాఖలో భూముల వ్యవహారం అంశాన్ని డైవర్ట్ చేయడం కోసమే మాన్సాస్ ట్రస్ట్ చైర్మన్ అశోక్ గజపతిపై విమర్శలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

భారతీయ రైల్వేలు 156 కి పైగా హాస్పిటల్ మేనేజ్‌మెంట్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్ (హెచ్ఎంఐఎస్) ని భారతీయ రైల్వేలో అందుబాటులోకి తెచ్చాయి.

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 4: ప్రస్తుత ఐటి యుగంలో డిజిటలైజ్డ్ హెల్త్‌కేర్ అవాంతరాలు లేని సేవలను అందించడం ప్రస్తుత అవసరం. దీనిని దృష్టిలో ఉంచుకుని రైల్వే మంత్రిత్వ శాఖకు చెందిన మినీరత్న పిఎస్‌యు రైల్ టెల్ మరియు ఎలక్ట్రానిక్స్ ఉ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మంత్రిత్వ శాఖ కింద పనిచేసే సి-డాక్-ఏ యూనిట్ (ఇ శు గ్రూత్), పాన్ ఇండియా హాస్పిటల్ మేనేజ్‌మెంట్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్ (హెచ్ఎంఐఎస్) అమలు చేసే బాధ్యతను అప్పగించారు. 129 రైల్వే ఆసుపత్రులు మరియు 586 ఆరోగ్య విభాగాలలో వేగవంతమైన, అవాంతరాలు మరియు ఇబ్బంది లేని ఆరోగ్య సంరక్షణను అందించడానికి మొత్తం రైల్వే ఆరోగ్య వ్యవస్థను ఒకే నిర్మాణంలో తీసుకురావడానికి ఈ కార్యక్రమం చేపట్టారు.

రైల్వేలోని మొత్తం 11,76,300 మంది ఉద్యోగులలో నమోదిత ఉద్యోగ లబ్ధిదారుల సంఖ్య 11,24,058. జారీ చేయబడిన మొత్తం హెచ్ఎంఐఎస్ ఉద్యోగి కార్డులు 10,33,143. రైల్వేలోని మొత్తం 16,52,082 పెన్షనర్లలో రిజిస్టర్డ్ పెన్షనర్ల లబ్ధిదారులు 4,83,592. మొత్తం హెచ్ఎంఐఎస్ పెన్షనర్ లబ్ధిదారుల కార్డులు 3,75,440 జనరేట్ చేయబడ్డాయి. ఉద్యోగులపై సగటున 3-4 ఆధారపడి ఉంటారు. మరియు పెన్షనర్లు 2-3 డిపెండెంట్లను కలిగి ఉంటారు.

హెచ్ఎంఐఎస్ ఇప్పటికే భారతీయ రైల్వేలలో 156 ఆరోగ్య సౌకర్యాలను ఏర్పాటు చేసింది. బ్యాలెన్స్ హెల్త్ సదుపాయాలపై మరింత వేగవంతమైన విస్తరణ 2021 లో చేయబడుతుంది. హెచ్ఎంఐఎస్ సొల్యూషన్ క్లినికల్ కేర్ మరియు హాస్పిటల్ అడ్మినిస్ట్రేషన్ యొక్క మొత్తం వ్యవస్థ రైల్వే హాస్పిటల్స్‌కు సంబంధించిన 20 మాడ్యూల్స్‌తో కవర్ చేస్తుంది. మాడ్యూల్స్ ఓపిడి, ఐపిడి, ల్యాబ్‌లు, ఓటి, బ్లడ్ బ్యాంక్, ఫార్మసీ, రిఫరల్స్, మెడికల్ ఎగ్జామినేషన్స్ మరియు మెడికల్ క్లెయిమ్‌ల రీయింబర్స్‌మెంట్ మొదలైన హాస్పిటల్ మేనేజ్‌మెంట్ యొక్క కోర్ మరియు అనుబంధ అవసరాలు రెండింటినీ కవర్ చేస్తాయి. వైద్య లబ్ధిదారులకు సాధికారత కల్పించడానికి మొబైల్ యాప్ కూడా అభివృద్ధి చేయబడింది. రోగులు ఎక్కడి నుండైనా తమ ఎలక్ట్రానిక్ మెడికల్ రికార్డ్ (ఈఎంఆర్) ని యాక్సెస్ చేయడానికి ఇది వీలు కల్పిస్తుంది. టెలి-కన్సల్టేషన్, ల్యాబ్ రిపోర్ట్ యాక్సెస్, రోగికి పంపిణీ చేయబడిన మందులు మొదలైన సదుపాయాలు కూడా ఈ యాప్ ద్వారా అందించబడతాయి. స్వీయ నమోదు ఫీచర్ కూడా ఈ యాప్‌లో అందుబాటులో ఉంది. ఈ వ్యవస్థ ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖకు చెందిన జాతీయ డిజిటల్ హెల్త్ మిషన్ ప్రోగ్రామ్‌తో పూర్తిగా అనుసంధానించబడి ఉంది. హెచ్ఎంఐఎస్ ఇండియన్ రైల్వే యొక్క ప్రత్యేకమైన మెడికల్ ఐడీ (యుఎంఐడి), ఐ-పాస్ మరియు ఎఆర్‌పిఎఎన్ మొదలైన అనేక ఇతర డిజిటల్ కార్యక్రమాలతో సమకాలీకరించబడింది. అలాగే అవసరానికి అనుగుణంగా మరింత అనుసంధానం చేయగల సామర్థ్యం కూడా ఉంది. రైల్వే హెల్త్‌కేర్ లబ్ధిదారుల ప్రత్యేక మెడికల్ ఐడి (యుఎంఐడి) ద్వారా అందుబాటులో ఉండే హెల్త్ డేటా డిజిటలైజేషన్ హెల్త్‌కేర్ సేవలకు ఇబ్బంది లేకుండా మరియు పారదర్శకంగా చేస్తుంది. హెచ్ఎంఐఎస్ యాప్‌లోని క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయడం ద్వారా రోగి ఓపిడి అపాయింట్‌మెంట్ తీసుకోవచ్చు. ఇది సుమారు 10 మిలియన్ల మంది రైల్వే ఆరోగ్య లబ్ధిదారులకు సంరక్షణ మరియు ఆరోగ్య సేవలలో మెరుగుదలను అందిస్తుంది.

భారత జాతి ఐకమత్యమే అన్నింటికన్నా ముఖ్యం: ఉపరాష్ట్రపతి పిలుపు

తద్వారా ప్రపంచ ఐకమత్యం, విశ్వమానవ సౌభ్రాతృత్వానికి బాటలు వేయాలి

-పాశ్చాత్యదేశాల ఆలోచనలను, వలస పాలకుల ఆలోచనలను అనుసరించేకంటే స్వతంత్ర విధానాలతో ముందుకెళ్లాలని యువతకు పిలుపు

-వైభవోపేతమైన భారతదేశ సంస్కృతి, ఆధ్యాత్మికతే మూలాధారం.. ఆధ్యాత్మిక చేతనను జాగృతం చేయడం తక్షణావసరం

-శ్రీ అరబిందో 150వ జయంతి ప్రారంభోత్సవం సందర్భంగా ఫొటో ఎగ్జిబిషన్ ను ప్రారంభించిన ఉపరాష్ట్రపతి శ్రీ ముప్పవరపు వెంకయ్యనాయుడు

-ప్రపంచమంతా అరబిందో బోధనలు, ఆలోచనల సందేశాన్ని విస్తరింపజేయాలని సూచన? విద్యార్థులకు బాల్యం నుంచే ఆధ్యాత్మిక ఆదర్శాలను బోధించాలని సూచన

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 4:భారతదేశాన్ని కుల, మత, ప్రాంత, భాష, వర్ణ, జాతి ఆధారంగా విడదీయాలని చూస్తున్న దేశ విభజన శక్తులతో పోరాడాల్సిన సమయం ఆసన్నమైందని భారత ఉపరాష్ట్రపతి శ్రీ ముప్పవరపు వెంకయ్యనాయుడు పేర్కొన్నారు. భారతదేశ 75వ స్వాతంత్ర్య సంబరాలను జరుపుకుంటున్న ఈ సమయంలో.. అలాంటి జాతివ్యతిరేక శక్తులను తుదముట్టించడం ద్వారా దేశ ఐకమత్యానికి కృషిచేయడాన్ని ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకోవాలన్నారు.

శ్రీ అరబిందో 150వ జయంత్యుత్సవాల ప్రారంభ సూచకంగా హైదరాబాద్‌లోని శ్రీ అరబిందో ఇంటర్నేషనల్ స్కూల్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ప్రత్యేకమైన ప్రదర్శనను ఉపరాష్ట్రపతి ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీ అరవిందుల వారికి ఆయన నివాళులు అర్పించారు. భిన్నత్వంలో ఏకత్వమే భారతదేశ ప్రత్యేకత అన్న ఉపరాష్ట్రపతి, ఈ ఆదర్శాన్ని మరింత ముందుకు తీసుకెళ్తూ భారతదేశ భవిష్యత్తును మరింత ప్రకాశవంతంగా, గౌరవప్రదంగా చేయడంలో దేశ యువత ప్రత్యేకమైన చొరవతీసుకోవాలని సూచించారు. దేశంలో శాంతి, సామరస్యాలను కాపాడాలన్నారు.

భారతదేశ సంస్కృతికి మన ఆధ్యాత్మికతే మూలమన్న ఉపరాష్ట్రపతి, మన ఆధ్యాత్మికతతో ప్రపంచానికి వెలుగులు పంచేందుకు శ్రీ అరవిందుల వారు విశేషమైన కృషిచేశారన్నారు. ప్రస్తుత ప్రపంచానికి ఆధ్యాత్మిక చేతన ఎంతో అవసరమని, ఇందుకోసం శ్రీ అరవిందులవారి స్ఫూర్తితో మరింత ముందుకు తీసుకెళ్లాలని ఆయన సూచించారు. మన దైనందిన జీవితంలోనూ ఆధ్యాత్మికత ఎంతో ప్రశాంతతను ఇస్తుందన్నారు. భారతగడ్డపై పుట్టిన యువతలో సహజంగానే అపారమైన శక్తిసామర్థ్యాలున్నాయని,వాటిని గుర్తించి, ఆ సామర్థ్యానికి సరైన పదునుపెట్టి, స్వతంత్ర ఆలోచనలతో పురోగతి సాధించాలని ఉపరాష్ట్రపతి సూచించారు. పాశ్చాత్య పద్ధతులను అనుసరించేకంటే మనవైన ఆలోచనలతో ముందుకెళ్లడమే మన అస్తిత్వాన్ని ఘనంగా ప్రపంచానికి చాటిచెబుతుందన్నారు. ఈ దిశగా యువత ఆలోచన చేయాలన్నారు.

ఘనమైన భారతదేశ చరిత్రను పునర్లిఖించాల్సిన అవసరాన్ని కూడా ఈ సందర్భంగా ఉపరాష్ట్రపతి నొక్కిచెప్పారు. మన విలువైన సంస్కృతి, సంప్రదాయాలను యావత్ ప్రపంచం స్వాగతిస్తోందని, అది మనకు గర్వకారణమని ఉపరాష్ట్రపతి అన్నారు. ఆ గౌరవాన్ని మరింత ముందుకు తీసుకెళ్లడాన్ని కూడా యువత బాధ్యతగా తీసుకెళ్లాలన్నారు.

శ్రీ అరవిందుల వారు గొప్ప యోగి, తత్వవేత్త, కవి, స్వాతంత్ర్య సమరయోధుడిగా మనకెంతో స్ఫూర్తిని పంచారన్న ఉపరాష్ట్రపతి, తన రచనల ద్వారా మనలో సంపూర్ణ స్వాతంత్ర్య భావనను మనలో రగిలించడంతోపాటు, ఆధ్యాత్మిక భావనను జాగృతం చేయడం ద్వారా మనలో నిరంతరం కొత్తశక్తిని సృష్టించుకునేందుకు మార్గదర్శనం చేశారని గుర్తుచేశారు.

1947లో భారతదేశ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా భారతజాతిని ఉద్దేశించిన శ్రీ అరవిందులవారు ఇచ్చిన సందేశాన్ని ఉపరాష్ట్రపతి ప్రస్తావిస్తూ, మానవ నాగరికత అభివృద్ధిలో ఆసియా ప్రాంతం కీలకపాత్ర పోషించాలని, స్వయం సమృద్ధితో సమైక్య భారతదేశం, ఆసియా అభివృద్ధిలో కీలకపాత్ర పోషించాలంటూ అభిలషించిన విషయాన్ని గుర్తుచేశారు. వ్యక్తిగతంగా, సామాజికంగా, దేశంగా మనమంతా ఐకమత్యంతో, జాతీయవాదంతో, ఆధ్యాత్మిక భావనతో ముందుకెళ్లడమే ఇందుకు సాధనమన్న శ్రీ అరవిందుల వారి మాటలను ఉపరాష్ట్రపతి ప్రస్తావించారు.

నేడు విశ్వమానవాళి ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి శ్రీ అరవిందులవారు సూచించినట్లుగా ఆధ్యాత్మిక చేతన, సచేతనత్వమే సరైన మార్గదర్శనం చేస్తుందని, పుదుచ్చేరిలో 'అరోవిల్లే'ను శ్రీ అరవిందులవారు ఏర్పాటుచేయడమే ప్రపంచ ఐకమత్యం కోసం వారి ఆలోచనకు నిదర్శనమన్నారు. శ్రీ అరవిందుల వారి స్వప్నాన్ని సాకారం చేసేందుకు యువత కృషి చేయాలని ఉపరాష్ట్రపతి పిలుపునిచ్చారు.

విద్యాభ్యాసం కేవలం ఉద్యోగాన్వేషణ కోసమో, జీవనోపాధి కోసమో కాకూడదని, విజ్ఞాన సముపార్జన, మాతృభూమికోసం పనిచేయడం, దేశాభివృద్ధిలో భాగస్వాములు కావడమే విద్య ద్వారా మనకు అలవడాలన్న శ్రీ అరవిందుల వారి స్వప్నాన్ని ఉపరాష్ట్రపతి గుర్తుచేశారు. ఈ దిశగా, విద్యార్థుల్లో చదువుతోపాటు నైతికత, ఆధ్యాత్మికతతోపాటు సామాజిక బాధ్యత వంటి వాటిని బోధిస్తున్న శ్రీ అరబిందో ఇంటర్నేషనల్ స్కూల్కృషిని ఆయన అభినందించారు.

భారతీయ ప్రాచీన విజ్ఞానాన్ని తర్వాతి తరాలకు అందించడంలో ఉపాధ్యాయులదే కీలకమైన పాత్ర అని ఉపరాష్ట్రపతి సూచించారు. విలువలతో కూడిన విద్య ద్వారానే భారతదేశం తన సంపూర్ణ శక్తిసామర్థ్యాలను తెలుసుకోగలుగుతుందన్నారు.

శ్రీ అరవిందుల వారి జీవితం, సందేశాన్ని ప్రతిబింబించేలా ప్రదర్శనను ఏర్పాటుచేసిన పాఠశాల యాజమాన్యాన్ని ఉపరాష్ట్రపతి అభినందించారు. కార్యక్రమం ప్రారంభంలో శ్రీ అరవిందుల జీవితాన్ని ప్రతిబింబించేలా వివిధ సాంస్కృతిక కార్యక్రమాలను ప్రదర్శించిన విద్యార్థులను వేదికపైకి పిలిచి మరీ ఉపరాష్ట్రపతి అభినందించారు.

ఈ కార్యక్రమంలో కర్ణాటక ఒడిశా మాజీ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శ్రీరామచంద్రుడు తేజావత్, మణిపూర్ విశ్వవిద్యాలయ కులపతి ఆచార్య తిరువతి రావు, పాఠశాల అధ్యాపకులు, పలువురు విద్యార్థులు, వివిధ రంగాల ప్రముఖులు పాల్గొన్నారు.

దేశంలోని అంగన్‌వాడీ కార్యకర్తలు.. సహాయకులను ఉద్దేశించి కేంద్ర మహిళా- శిశు సంక్షేమ శాఖ మంత్రి శ్రీమతి స్మృతి ఇరానీ ప్రసంగం

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 4: 'ఆజాదీకా అమృత్ మహోత్సవ్'లో భాగంగా దేశమంతటా సెప్టెంబరు నెల మొత్తం 'పోషణ మాసం' వేడుకలు నిర్వహిస్తున్న నేపథ్యంలో కేంద్ర మహిళా-శిశు సంక్షేమశాఖ మంత్రి శ్రీమతి స్మృతి జుబిన్ ఇరానీ ఇవాళ అంగన్‌వాడీ కార్యకర్తలనుద్దేశించి ప్రసంగించారు. మహిళల, పిల్లల సర్వతోముఖ శ్రేయస్సుకు, అభివృద్ధికి భరోసా ఇస్తూ అవిశ్రాంతంగా కృషి చేస్తున్నారంటూ ముందుగా అంగన్‌వాడీ కార్యకర్తలు, సహాయకులందరికీ ఇరానీ కృతజ్ఞతలు తెలిపారు. అలాగే 'పోషణ్ 2.0' కింద చేపట్టే వివిధ కార్యక్రమాలపై అభిప్రాయాలు, సలహాలు ఇవ్వాల్సిందిగా ఆమె వారిని కోరారు. ఈ నెలంతా సాగే 'పోషణ మాసోత్సవాల్లో' భాగంగా ప్రతి అంగన్‌వాడీ కేంద్రం పరిధిలో... ముఖ్యంగా దేశంలోని ప్రగతి కాముక జిల్లాలన్నిటిలోనూ 'పోషణ వాటికలు' (పౌష్టిక ఉద్యానాలు) ఏర్పాటు చేయాలని కేంద్ర మహిళా-శిశు సంక్షేమశాఖ మంత్రి కార్యకర్తలందరినీ కోరారు. దీనికి సంబంధించి కేంద్ర ప్రభుత్వం అన్నివిధాలా సహాయసహకారాలు అందిస్తుందని హామీ ఇచ్చారు. పోషణ వాటికలకు తాజా ఉత్తేజం దిశగా అధికారులతో సమష్టిగా పనిచేయాలని అంగన్‌వాడీ కార్యకర్తలకు ఆమె సూచించారు.

సుసంపన్న, ఆరోగ్యవంతమైన జాతి నిర్మాణాన్ని ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ ఆకాంక్షిస్తున్నారని, ఈ దిశగా మహిళలు, పిల్లల సంక్షేమాన్ని ఒక ఉద్యమంలా చేపట్టడం ప్రధానమని ఆయన నిర్దేశించినట్లు కేంద్ర మంత్రి నొక్కిచెప్పారు. ఇందుకోసం అన్ని అంగన్‌వాడీ కేంద్రాలకూ అత్యాధునిక మౌలిక సౌకర్యాలు కల్పించడంసహా అన్నివిధాలా అండదండలు అందించాల్సిందిగా ప్రధాని ఆదేశించారని గుర్తుచేశారు. ఆ మేరకు 'పోషణ్ 2.0' కింద మెరుగైన మౌలిక వసతులతో అంగన్‌వాడీ కేంద్రాలను మరింత పటిష్ఠంగా తీర్చిదిద్దుతామని శ్రీమతి ఇరానీ చెప్పారు. అంతేకాకుండా మహిళలు, పిల్లల పౌష్టికాహార అవసరాలు తీర్చేందుకు అన్నివిధాలా కృషి చేస్తామని తెలిపారు.

దేశంలోని అంగన్‌వాడీ కార్యకర్తలందరికీ ప్రత్యేక బీమా పథకాన్ని అమలు చేయనున్నట్లు శ్రీమతి ఇరానీ వెల్లడించారు. ఈ బీమా సదుపాయం కల్పనకు వీలుగా సంబంధిత వివరాలు అందజేయాలని అన్ని రాష్ట్రాలనూ కోరినట్లు ఆమె తెలిపారు. అనంతరం తన ప్రసంగం ముగిస్తూ- అంగన్‌వాడీ కార్యకర్తలు వివిధ కార్యక్రమాల ద్వారా చేసిన కృషికి కృతజ్ఞతలు తెలపడంలో పోషణ మాసోత్సవాల కింద చేపట్టే కార్యకలాపాలు ఒక అవకాశం కల్పిస్తాయని కేంద్ర మంత్రి పేర్కొన్నారు. అంగన్‌వాడీ కార్యకర్తల అవిశ్రాంత కృషిని అభినందించేందుకు ఒక నెల సమయం సరిపోదని, ఏడాది మొత్తం అవసరమని ఆమె అన్నారు.

అది పట్టపగటి లూటీ : ప్రభుత్వ ఆస్తుల విక్రయంపై చిదంబరం

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 4: వాడుకలో లేని ప్రభుత్వ ఆస్తుల ద్రవ్యీకరణ విధానం పట్ల మోదీ సారధ్యంలోని బీజేపీ ప్రభుత్వంపై కాంగ్రెస్ సీనియర్ నేత, కేంద్ర ఆర్థిక శాఖ మాజీ మంత్రి పీ చిదంబరం తీవ్ర విమర్శలు గుప్పించారు. జాతీయ మానెటైజేషన్ పైప్‌లైన్ (ఎన్ఎంపీ) స్కీమ్‌ను పట్టపగలు దోపిడీగా చిదంబరం అభివర్ణించారు. గత 70 ఏండ్లుగా నిర్మించిన ఆస్తులను కేంద్రం అమ్మకానికి పెడుతోందని ఆందోళన వ్యక్తం చేశారు.

ఆస్తుల విలువతో పోలిస్తే వాటి అమ్మకం ద్వారా వచ్చే మొత్తం స్వల్పమని, కేవలం కొన్ని కోట్ల రూపాయల కోసం 70 ఏండ్లుగా సృష్టించిన ఆస్తులను తెగనమ్మడం సరికాదని అన్నారు. ఉదాహరణకు రూ 1.3 లక్షల కోట్ల విలువైన ఆస్తులను రూ 1.5 లక్షల కోట్లకు ఆర్థిక మంత్రి విక్రయిస్తే దానిపై వచ్చే రాబడి ఎంతని ప్రశ్నించారు. రూ 20,000 కోట్ల అదనపు రాబడి కోసం ఏండ్ల తరబడి సమీకరించిన ఆస్తులను అమ్ముతారా అని చిదంబరం నిలదీశారు.

ఇది భారీ కుంభకోణం, పట్టపగలు చేసే దోపిడీ కాక మరేంటని ప్రశ్నించారు. ఎన్ఎంపీ చుట్టూ వెల్లువెత్తిన విమర్శలపై కేంద్ర ప్రభుత్వ ముఖ్య ఆర్థిక సలహాదారు సంజీవ్ సన్యాల్ స్పందించారు. ప్రభుత్వం వద్ద భారీగా ఆస్తులున్నాయని, వాటిని ప్రభుత్వం సొమ్ము చేసుకుని వనరులను సమీకరిస్తే వాటిని నూతన మౌలిక ప్రాజెక్టులపై ఖర్చు చేయడం, అణగారిన వర్గాల సంక్షేమానికి వెచ్చించేందుకు వెసులుబాటు ఉంటుందని అన్నారు

ఆజాదీ కా అమృత్ మహోత్సవ్‌లో భాగంగా జాతీయ స్థాయిలో మహాత్మా గాంధీ ఎన్ఆర్ఇజిఎ హక్కులు/ అర్హతల అవగాహన వారోత్సవం

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 4:ఆజాదీ కా అమృత్ మహోత్సవ్‌లో భాగంగా మహాత్మా గాంధీ ఎన్ఆర్ఇజి చట్టంలో పొందు పరిచిన హక్కులు, ఉపాధి గురించి శ్రామికులలో చైతన్యం/ అవగాహన తీసుకువచ్చేందుకు ఉపాధి అవగాహన వారోత్సవాలను రాష్ట్రాలు / కేంద్రపాలిత ప్రాంతాలు నిర్వహించాయి. ఈ వారోత్సవాలను 27 ఆగస్టు నుంచి 2 సెప్టెంబర్ 2021 వరకు జరిగాయి. ఉపాధి కోరుతున్న వారికి చట్టంలోని అనేక అంశాల ద్వారా మహాత్మాగాంధీ ఎన్ ఆర్ఇజిఎ అనేక చట్టపరమైన హక్కులను కల్పిస్తుంది.

సిక్కింలోని పశ్చిమ జిల్లాలో మహాత్మా గాంధీ ఎన్ఆర్ఇజిఎ చట్టం కింద గల హక్కులు, ఉపాధి అవకాశాల గురించి శ్రామికులలో చైతన్యాన్ని తీసుకువచ్చేందుకు అధికారులు కృషి చేస్తున్నారు.

ప్రజలకు ఉపాధి అవకాశాలను అందుబాటులోకి తెచ్చేందుకు రాష్ట్రాలు/ కేంద్రపాలిత ప్రాంతాలు అనేక చొరవలు తీసుకున్నాయి. తమ తమ జిల్లాలు, బ్లాకులు, గ్రామ పంచాయితీలలో రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలు సమన్వయంతో పలు కార్యకలాపాలను నిర్వహించాయి. శ్రామికుల సౌకర్యార్థం వివిధ జిల్లాలలో గ్రామ పంచాయితీ భవనాలలో గ్రామ సభలు నిర్వహించగా, కొన్ని జిల్లాలలో పని ప్రాంతంలో కార్మికులను అధికారులు కలుసుకున్నారు. వివిధ రాష్ట్రాలు, కేంద్ర ప్రాంతాలలో అధికారులు, ఉద్యోగులు మహాత్మా గాంధీ ఎన్ఆర్ఇజిఎ లబ్ధిదారులు ఈ కార్యక్రమంలో చురుకుగా, ఉత్సాహంతో పాల్గొన్నారు. ఈ ఉపాధి, హక్కుల చైతన్యం గురించిన కార్యక్రమాలు లబ్ధిదారులు మహాత్మగాంధీ ఎన్ఆర్ఇజి పథకం నుంచి గరిష్టంగా లబ్ధి పొందేందుకు తోడ్పడతాయి.

దుంగర్‌పూర్ జిల్లాలో గ్రామ పంచాయితీ సమితి ఎంజిఎన్ఆర్ఇజిఎ కార్మికుల కోసం అవగాహనా కార్యక్రమాన్ని నిర్వహించింది.

ఇండియాఏ75 ఆజాదీ కా అమృత్ మహోత్సవ్ అన్నది 75వారాల వేడుక. ఈ వేడుకలనుప్రధానమంత్రి 12 మార్చి 20న ప్రారంభించారు.

త్వరలో ఏపీ అసెంబ్లీ వర్షాకాల సమావేశాలు

అమరావతి, సెప్టెంబర్ 4:అసెంబ్లీ వర్షాకాల సమావేశాలు నిర్వహించేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సిద్ధమవుతోంది. ఈ నెల 21 లేదా 22 నుంచి అసెంబ్లీ సమావేశాలు ఉండే అవకాశం ఉందని తెలుస్తోంది. వారం రోజులు లేదా 5 పనిదినాలు ఈ సమావేశాలు ఉండనున్నట్లు అధికారులు చెబుతున్నారు. తిరిగి డిసెంబరులో మరోసారి అసెంబ్లీ సమావేశమయ్యే అవకాశం ఉన్నట్లు సమాచారం.

ఈ నెలలోనే ఒకేసారి ఎక్కువ రోజులు సమావేశాలు నిర్వహించడం కంటే ఈ నెలలో ఐదు రోజులు.. డిసెంబర్?లో మరో ఐదు లేదా వారం రోజులు నిర్వహిస్తే బాగుంటుందన్న ప్రతిపాదన ఉన్నట్లు సమాచారం. దీనిపై ప్రభుత్వం ఇంకా తుదినిర్ణయానికి రావాల్సి ఉంది.

జూరాలకు పోటెత్తిన వరద



మహబూబ్‌నగర్, సెప్టెంబర్ 4: ఎగువన వర్షాలు కురుస్తుండటంతో జూరాల ప్రాజెక్టుకు భారీగా వరద వస్తున్నది. ప్రాజెక్టులోకి 17 వేల క్యూసెక్కుల నీరు వస్తున్నది. వరద ప్రవాహం పెరిగే అవకాశం ఉండటంతో అధికారులు 24,173 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 318.516 మీటర్లు కాగా, ప్రస్తుతం 317.960 మీటర్ల వద్ద నీరు ఉన్నది. జూరాలలో 9.657 టీఎంసీల నీటిని నిల్వ చేయవచ్చు. ఇప్పుడు 8.531 టీఎంసీల నీరు నిల్వ ఉన్నది.

ఇక నాగార్జున సాగర్ ప్రాజెక్టుకు వరద ప్రవాహం కొనసాగుతున్నది. జలాశయంలోకి 23,586 క్యూసెక్కుల వరద వస్తుండగా, 21,517 క్యూసెక్కుల నీటిని కిందికి వదులుతున్నారు. సాగర్ పూర్తిస్థాయి నీటిమట్టం 590 అడుగులు. ప్రస్తుతం 587.90 అడుగుల వద్ద నీటి మట్టం ఉన్నది. ప్రాజెక్టు గరిష్ఠ నీటినిల్వ 312.0450 టీఎంసీలు కాగా, 306.0410 టీఎంసీల నీరు నిల్వ ఉన్నది.

తెలంగాణ వచ్చాకే పాడి పరిశ్రమ అభివృద్ధి : మంత్రి సబితా ఇంద్రారెడ్డి

మహేశ్వరం, సెప్టెంబర్ 4:: తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాతనే పాడి పరిశ్రమ అభివృద్ధి చెందుతుందని విద్యాశాఖమంత్రి సబితాఇంద్రారెడ్డి అన్నారు. 250కోట్లతో రావిర్యాల గ్రామంలో 32 ఎకరాలలో విజయడెయిరీ నిర్మిస్తున్నామని మంత్రి అన్నారు. రైతుల శ్రేయస్సు కోసం ఏర్పాటు చేస్తున్నవిజయ డెయిరీ ఫాం మన ప్రాంతానికి రావడం చాలా సంతోషంగా ఉందని సబితారెడ్డి అన్నారు. ఈ విషయంలో రాష్ట్ర ప్రభుత్వానికి దన్యవాదాలు తెలుపుతున్నామని ఆమె అన్నారు.

మన తెలంగాణలో పాల ఉత్పత్తికి డిమాండ్ బాగా ఉందని అన్నారు. రైతులందరూ విజయడైయిరీని ఆధరించి దానిని ముందుకు తీసుకెళ్లాలని అన్నారు. ప్రతి రైతు విజయడెయిరీకి పాలను అమ్మాలని ఆమె రైతులకు సూచించారు. ఈకార్యక్రమంలో విజయడెయిరీ చైర్మన్ లోక భూపాల్‌రెడ్డి, ఎమ్మెల్యేలు జైపాల్‌యాదవ్, అంజయ్యయాదవ్, ఎమ్మెల్సీలు సురభివాణిదేవి, యెగ్గెమల్లేశం, రంగారెడ్డి జిల్లా పరిషత్ చైర్పర్సన్ తీగల అనితాహరినాథ్‌రెడ్డి, ప్రిన్సిపల్ సెక్రటరీ అనితారాజేందర్, కలెక్టర్ అమోయ్‌కుమార్, విజయడెయిరీ ఎండీ శ్రీనివాసరావు, తుక్కుగూడ మున్సిపల్ చైర్మన్ మధుమోహన్, వైస్ చైర్మన్ భవాని వెంకట్‌రెడ్డి,కమిష

ప్రజలను ఉద్ధరించే పథకాలు ఒక్కటైనా తెచ్చారా: మంత్రి కొప్పుల ఈశ్వర్

జమ్మికుంట, సెప్టెంబర్ 4: : కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ప్రజలను ఉద్ధరించే ఒక్క పథకాన్ని కూడా తేలేదని మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు. జమ్మికుంట మండలం ధర్మారంలో గౌడ కుల సంఘానికి మంజూరైన రూ.20 లక్షల నిధుల ప్రొసిడింగ్ పత్రాలను ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్‌తో కలిసి మంత్రి శనివారం అందజేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ.. ప్రధాని మోదీ ప్రజలను మాయ మచ్చీంద్ర చేస్తున్నాడని ఆరోపించారు.

దేశాన్ని అప్పుల పాలుచేసి సర్వ నాశనం పట్టిస్తున్నాడని అన్నారు. తెలంగాణలో జరిగిన అభివృద్ధి దేశానికి తలమానికంగా నిలుస్తుందని ఆయన పేర్కొన్నారు. అన్ని వర్గాల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం పాటుపడుతున్నదని చెప్పారు. తెలంగాణ ప్రభుత్వం పేదల సంక్షేమం కోసం చేస్తున్న కృషి మరే రాష్ట్రంలో లేదని తెలిపారు. ముఖ్యమంత్రి కేసీఆర్ అన్ని మతాలు, కులాలను గౌరవిస్తూ ఆదరిస్తున్నారని పేర్కొన్నారు.అంతేకాకుండా వృత్తి కులాలు, కుల సంఘాలకు ఆత్మగౌరవ భవనాల నిర్మాణానికి విలువైన స్థలాలను సైతం కేటాయించడమే కాక నిధులు మంజూరు చేశారని గుర్తుచేశారు. ఈ సమావేశంలో టీఆర్ఎస్ హుజూరాబాద్ అభ్యర్థి గెల్లు శ్రీనివాస్ యాదవ్, మున్సిపల్ చైర్మన్ రాజేశ్వరరావు, టీఆర్ఎస్ పట్టణ శాఖ అధ్యక్షుడు రాజ్ కుమార్, కౌన్సిలర్ వీరన్నగౌడ్, సింగిల్ విండో చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో ఉంటూ వెన్నపోటు పొడవద్దు: కోమటిరెడ్డిపై మధుయాష్కీ ఫైర్

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 4:మాజీ సీఎం వైఎస్ సంస్మరణ సభ తెలంగాణ కాంగ్రెస్ లో చిచ్చు రేపింది. వైఎస్ షర్మిల పార్టీ కోసం వైఎస్ విజయమ్మ ఏర్పాటు చేసిన సంస్మరణ సభకు ఎవరూ వెళ్లొద్దంటూ టీపీసీసీ స్పష్టమైన ఆదేశాలు ఇచ్చినా.. సభకు వెళ్లిన ఎంపీ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిపై టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్ మధుయాష్కీ గౌడ్ మండిపడ్డారు. వైయస్ విజయమ్మ నిర్వహించిన సమ్మేళనంకు కోమటిరెడ్డి వెళ్లడాన్ని ఆయన తప్పుపట్టారు.

కోమటిరెడ్డి ఎదుగుదలకు కాంగ్రెస్ పార్టీ అధినేత్రి సోనియాగాంధీ కారణమని గుర్తు చేశారు. పార్టీ నిర్ణయాన్ని కాదని సమ్మేళనంకు వెళ్లడం పార్టీ ప్రతిష్టను దెబ్బతీస్తుందని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ నుంచి వెళ్లిపోవాలనుకుంటే పోవచ్చన్న యాష్కి? పార్టీలో ఉంటూ వెన్నుపోటు పొడిచే ప్రయత్నం చేయవద్దని హితవు పలికారు. తెలంగాణ రాష్ట్రానికి వ్యతిరేకంగా విజయమ్మ చేసిన వ్యాఖ్యలను కోమటిరెడ్డి సమర్థిస్తారా? అని ప్రశ్నించారు. కాంగ్రెస్ ఎమ్మెల్యే సీతక్కపై కోమటిరెడ్డి చేసిన వ్యాఖ్యలను ఖండిస్తున్నామని చెప్పారు. సంస్కారం లేని వాళ్లే ఇలా మాట్లాడతారని మధుయాష్కీ పేర్కొన్నారు.

కాగా, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి దివంగత వైఎస్ రాజశేఖర్ రెడ్డి 12వ వర్ధంతి సందర్భంగా సెప్టెంబర్ 2న హైదరాబాద్ లో వైఎస్ విజయమ్మ నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనానికి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి హాజరైన సంగతి తెలిసిందే. వైఎస్ఆర్ కుటుంబంతో తనకు ఉన్న అనుబంధాన్ని దృష్టిలో ఉంచుకొని తాను ఈ సమావేశానికి వెళ్తున్నట్టుగా కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తెలిపారు. ఈ సమావేశం రాజకీయాలకు అతీతమని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ సమావేశానికి ఎవరూ వెళ్లొద్దని కాంగ్రెస్ పార్టీ నేతలను ఆదేశించింది. అయినప్పటికీ కోమటిరెడ్డి ఈ సమ్మేళనానికి హాజరవ్వడం కాంగ్రెస్ నేతలు మండిపడుతున్నారు.

బీఎస్ఎన్ఎల్ ఉద్యోగిగా నమ్మబలుకుతూ మహిళకు రూ 10.85 లక్షలకు టోకరా!

ముంబై, సెప్టెంబర్ 4:: ప్రభుత్వాలు, పోలీసులు పలు చర్యలు చేపడుతున్నా సైబర్ నేరాలకు అడ్డుకట్టపడటం లేదు. తాజాగా ఓ కేటుగాడు బీఎస్ఎన్ఎల్ ఎగ్జిక్యూటివ్‌గా చెప్పుకుంటూ మహిళను రూ 10.85 లక్షలకు మోసం చేశాడు. ఆమె మొబైల్ సిమ్‌ను యాక్టివేట్ చేసే పేరుతో బాధితురాలి క్రెడిట్, డెబిట్ కార్డుల వివరాలు తీసుకుని ఘరానా మోసానికి పాల్పడ్డాడు. పుణేలోని వనవాడి ప్రాంతానికి చెందిన 57 ఏండ్ల మహిళ గురువారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయడంతో ఈ ఘటన బయటపడింది.

పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఈ ఏడాది ఫిబ్రవరిలో ఆమె వాట్సాప్‌కు బీఎస్ఎన్ఎల్ లోగోతో మెసేజ్ వచ్చింది. మెసేజ్ పంపిన వ్యక్తి తాను కొత్తురద్ కార్యాలయానికి చెందిన బీఎస్ఎన్ఎల్ ఉద్యోగినని చెప్పుకున్నాడు. ఆమె మొబైల్ సిమ్ గడువు తీరిందని, 24 గంటల్లో కనెక్షన్ డిస్‌కనెక్ట్ అవుతుందని నమ్మబలికాడు. సిమ్ యాక్టివేషన్ కోసం వాట్సాప్ మెసేజ్‌లో ఇచ్చిన నెంబర్‌కు కాల్ చేయాలని కోరాడు. సిమ్ యాక్టివేట్ చేసే పేరుతో ఆమె డెబిట్, క్రెడిట్ కార్డుల వివరాలను తెలుసుకుని ఆమె బ్యాంకు ఖాతా నుంచి రూ 10.85 లక్షలు కాజేశాడు. బాధితురాలి ఫిర్యాదు ఆధారంగా పోలీసులు దర్యాప్తు ముమ్మరం చేశారు.

ఆపదలో ఉన్న చిన్నారికి
అండగా నిలిచిన మై వేములవాడ చారిటబుల్ ట్రస్టు

– ట్రస్ట్ ద్వారా 10వేల ఆర్థిక సహాయం

మై వేములవాడ చారిటబుల్ ట్రస్టుకు కృతజ్ఞతలు తెలిపిన తల్లిదండ్రులు

రాజన్న సిరిసిల్ల, సెప్టెంబర్ 4 :(నేటినిజం ప్రతినిధి): ఆపదలో ఉన్న పేద చిన్నారికి అండగా నిలిచి మరోసారి తన గొప్ప మనసును మై వేములవాడ చారిటబుల్ ట్రస్టు చాటుకున్నారు. వివరాల్లోకి వెళ్తే వేములవాడ పట్టణంలోని సుభాష్ నగర్ ప్రాంతానికి చెందిన సయ్యద్ పాష దంపతులకు కూతురు జన్మించింది. ఆచిన్నారి అనారోగ్యంతో బాధపడుతూ ఉండడంతో చికిత్సనిమిత్తం కరీంనగర్ హాస్పిటల్లో టెస్టులు చేయించగా, ఆ చిన్నారికి మదీహాకి ప్లాస్మా అమోనియా, గుండె సంబంధిత వ్యాధి ఉన్నట్లు డాక్టర్లు ధ్రువీకరించారు. దాంతో అంతంత మాత్రంగా ఉన్న ఆదాయంతో అమ్మాయికి చికిత్స చేయించలేక చిన్నారి పడుతున్న బాధను చూడలేక, కరీంనగర్ లోని ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స నిమిత్తం తీసుకువెళ్లారు. డాక్టర్లు తమపాపకు చికిత్స నిమిత్తం 3లక్షల రూపాయల వరకు ఖర్చు అవుతుందని తెలిపినట్లు పాపతండ్రి సయ్యద్ పాషా రోదిస్తూ తమపాపను ఎలాగైనా దాతలు ఆదుకోవాలని, మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులను వేడుకోగా, మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు ఆధ్వర్యంలో దాతల నుండి విరాళాలు సేకరించి, పదివేల రూపాయలు చెక్కును ఈరోజు ఆర్థికసహాయంగా అందించారు. ఇంకా ఎవర్నైనా దాతలు ఆపాపకు ఆర్థిక సహాయం చేయాలనుకునే వారు ఎవరైనా

దాతలు ముందుకువచ్చి ఈ క్రింది గూగుల్ పే 9246939388 నంబరుకు పంపితే, వారికి అందజేయడం జరుగుతుందని ట్రస్ట్ సభ్యులు తెలిపారు.ఇట్టి కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు మధు మహేష్, డాక్టర్ బెజ్జంకి రవీందర్, నాగుల చంద్రశేఖర్, గొంగళ్ళ రవికుమార్, వొడ్యాల వేణు, ప్రతాప నటరాజు పాల్గొన్నారు.

తన ప్రతిష్ఠాత్మక కార్యక్రమం 'హీరోస్ బిహైండ్ ది హీరోస్' ద్వారా కొవిడ్-19 యోధులకు కృతజ్ఞతలు తెలియజేస్తున్న సోనీ ఏయ్!

హైదరాబాద్ , సెప్టెంబర్ 4: ఈ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ప్రముఖ పిల్లల ఎంటర్‌టైన్‌మెంట్ ఛానెల్ సోనీ ఏయ్ ! తన వార్షిక సన్మాన కార్యక్రమం 'హీరోస్ బిహైండ్ ది హీరోస్'ను తిరిగి చేపడుతోంది. క్లిష్టమైన పరిస్థితుల్లో ఎంతో తెగింపుతో సమాజానికి ఎంతో సహకారం అందించిన కొవిడ్ యోధులనుఈ కార్యక్రమం ద్వారా ప్రశంసించి ధన్యవాదాలు తెలియజేయనుంది. అవసరమైన సమయంలో తమ నిస్వార్థ సేవతో జాతికి స్ఫూర్తిని నింపిన ఈ నిజమైన హీరోల అద్భుతమైన కృషిని అభినందించేందుకు ఈ కార్యక్రమం ద్వారా ఛానెల్ దేశమంతటిని ఐక్యం చేసేందుకు ప్రయత్నిస్తోంది. నాలుగేళ్ల క్రితం ఉద్భవించిన ఈ కార్యక్రమం పిల్లలను బాగా ఆకట్టుకుంటోంది. అమూల్యమైన ఉదాహరణలతో అమూల్యమైన పాఠాలు నేర్పిన వారి గురించి తెలుసుకోవడం పిల్లల్లో స్ఫూర్తి నింపుతోంది. 'హీరోస్ బిహైండ్ ది హీరోస్' ప్రచారం ద్వారా గత ఎడిషన్లలో సోనూ సూద్, సానియా మిర్జా, సుభాష్ ఘాయ్, అనుపమ్ ఖేర్, బైజూ రవీంద్రన్, సుధా మూర్తి, పండిట్ బిర్జూ మహారాజ్, మహావీర్ సింగ్ ఫొగట్ వంటి ఛాంపియన్లను సోనీ ఏయ్! సన్మానించింది. సమాజానికి సేవ చేసి మెరుగైన భవిష్యత్ కోసం ఆశను కల్పించిన 15 మంది యోధులను ఈ సంవత్సరం ఛానెల్ గుర్తించింది.

విజేతల పేర్లు:1.ఫేయ్ డి సౌజా – తన వేదిక ద్వారా కొవిడ్–19 వనరులు సులభంగా అందుబాటులో ఉంచేందుకు ఆమె అద్భుతమైన నాయకత్వ నైపుణ్యాన్ని ప్రదర్శించారు. తప్పుడు సమాచారం విచ్చలవిడిగా వచ్చిపడుతున్న సమయంలో ఆమె ఇన్‌స్టాగ్రామ్ హ్యాండిల్ ఒక విశ్వసనీయమైన వార్త వనరుగా నిలిచింది.

2.రాజుల్ శర్మ – భారతీయ క్రికెట్ అభిమానులకు చెందిన లాభాపేక్ష రహిత సంస్థ ఫ్యాన్ ఇండియా వ్యవస్థాపకులు. ఫ్యాన్ ఇండియా గ్రూప్ సభ్యులు ముంబయిలోని 400 కుటుంబాలకు 10 రోజులకు సరిపడా ఆహార పదార్థాలు సరఫరా చేశారు.

3. డా.సొహిల్ మక్వానా – గుజరాత్‌లోని అహ్మదాబాద్‌కు చెందిన వారు డాక్టర్ సొహిల్ మక్వానా. ధర్మూర్‌లోని జీఎంఈఆర్ఎస్ మెడికల్ కాలేజీలో పనిచేసే ఆయన తన రెండు ఫొటోలు షేర్ చేశారు. పీపీఈ సూట్ ధరించి చెమటలో తడిచినది, పీపీఈ సూట్ లేకుండా చెమటతో తడిసిపోయిన ఆ ఫొటోల ద్వారా ఆయన ఫ్రంట్‌లైన్ కార్మికులు ప్రతీ రోజు ఏం చేస్తారో లోకానికి తెలియజెప్పారు.

4. జయదేవ్ ఉనద్కట్ – కొవిడ్–19 మహమ్మారి బారిన పడి ప్రభావితులైన వారికి అత్యవసర వైద్య సదుపాయాలు కల్పించేందుకు రాజస్థాన్ పేసర్ జయదేవ్ ఉనద్కట్ తన టీ20 లీగ్ వేతనంలో 10% విరాళంగా అందించారు.

5.డాక్టర్ ఓం శ్రీవాస్తవ్– మహారాష్ట్ర కొవిడ్–19 టాస్క్‌ఫోర్స్ సభ్యుడిగా డాక్టర్ ఓం వ్యాధికి వ్యతిరేకంగా పోరాడటమే కాదు, అందరి భద్రతకు ప్రాధాన్యత ఇస్తూ పనిచేసే బృందాలకు నాయకత్వం వహించారు.

6.డాక్టర్ జగదీశ్ గాంధీ – శాంతియుత విద్యకు సంబంధించి ప్రతిష్ఠాత్మక యూనెస్కో బహుమతి గెలుచుకున్న జగదీశ్ గాంధీ ప్రపంచవ్యాప్తంగా శాంతిని నెలకొల్పేందుకు గడిచిన 50 ఏళ్లుగా అవిశ్రాంతంగా కృషి చేస్తున్నారు. ఈ కష్టకాలంలో చిన్నారుల చదువులను దృష్టిలో ఉంచుకొని సిటీ మాంటిస్సోరీ స్కూల్ విద్యార్థులు స్కూల్‌కు తిరిగివచ్చేలా కఠినమైన భద్రతా నియమాలు అనుసరించారు.

7. అనిల్ ప్రధాన్ – 21 సంవత్సరాల వయస్సులో ఒడిషాలోని తన గ్రామానికి తిరిగివెళ్లిన అనిల్ 3–ఇడియట్స్ తరహాలో సృజనాత్మక పాఠశాల నెలకొల్పారు. అనిల్ ఒక్కడే టీచర్‌గా కేవలం ముగ్గురు విద్యార్థులతో ప్రారంభమైన ఆ పాఠశాలలో ఇప్పుడు 124+ విద్యార్థులు 9 మంది ఫ్యాకల్టీ సభ్యులు ఉన్నారు.

8. రానా అయ్యూబ్ – కొవిడ్–19 కు సంబంధించిన సరైన, నిజమైన న్యూస్‌ను ట్విట్టర్, ఇన్‌స్టాగ్రామ్ వంటి సోషల్ మీడియా వేదిక ద్వారా అందించడమే కాదు రెండో దశ సంక్షోభ సమయంలో బెడ్స్ అందుబాటు, ఆక్సిజన్ సిలిండర్ల గురించి లీడ్స్ అందిచారు.

9.డాలీ సింగ్ – పీరియడ్స్ సమయంలో స్త్రీలు ఎందుకు వ్యాక్సిన్ వేసుకోకూడదనే అపోహలను పటాపంచలు చేసే ఈ ప్రముఖ ప్రభావశాలి కొవిడ్–19కు సంబంధించిన వనరులకు సంబంధించిన రెగ్యులర్ అప్‌డేట్స్ అందించారు.

10.తరిణి మనచందా– కంటెంట్ సృష్టికర్త, ది ఇనిషియల్ స్టూడియో వ్యవస్థాపకురాలైన ఈమె తన వేదిక ద్వారా కొవిడ్–19 వనరులు పంచడంతో పాటు స్నేహితులు, కుటుంబసభ్యులు, అనుచరులను తమ వంతు సాయం అందించాలని అర్థించారు.

11. సృష్టి దీక్షిత్– ఈ కంటెంట్ సృష్టికర్త ముందుకు వచ్చి కొవిడ్–19 వనరులు షేర్ చేయడమే కాదు తన కథలు, కంటెంట్ ద్వారా అవగాహన పెంచారు.

12.షెహర్‌జాదే ష్రాఫ్ తల్వార్ – ఫ్యాషన్, జీవనశైలి ప్రభావశాలి అయిన ఈమె సంక్షోభ సమయంలో ఆక్సిజన్ సిలిండర్లు, ఆస్పత్రి బెడ్స్ అందుబాటు గురించి అందరికీ సమాచారం అందిస్తూ నిరంతరం సాయపడ్డారు.

13. రస్నా బాసిన్ – ఢిల్లీకి చెందిన ఈ ప్రభావశాలి తన వేదికను అప్‌డేట్ చేసి దాన్ని రెండు భాగాలుగా విభజించారు. కొవిడ్ గైడ్‌లో చిట్కాలు, చర్యలు, కొవిడ్ ఎమర్జెన్సీలో– ప్లాస్మా, ఆక్సిజన్, లేదా వైద్యపరంగా అత్యవసర స్థితి ఏర్పడినప్పుడు చేపట్టాల్సిన చర్యలను వివరించారు.

14. హర్స్ తాలి అండ్ పరాటాస్ – ఈ తల్లి–కొడుకుల ద్వయం తమ టిఫిన్ డెలివరీ కిచెన్‌ను అన్నార్థులకు ఆహారం అందించే సేవగా మార్చారు. మహమ్మారి మొదటి, రెండో దశలో ఆకలితో బాధపడుతున్నవారికి ఆహారం అందించే వీరి సమాజానికి సాయమందించారు.

15.స్మైల్ ఫౌండేషన్ – సమాజంలో అణగారిన వర్గాలకు ఉచితంగా రేషన్ అందించడంతో పాటు టెలి–కన్సల్టింగ్, టెలి–కౌన్సెలింగ్ కూడా అందిస్తుంది స్మైల్ ఫౌండేషన్. సామాజిక దూరం పాటించడం, మనము, మన పరిసరాల్లో పరిశుభ్రత చర్యలు పాటించడం ద్వారా కొవిడ్–19ను ఎలా నివారించవచ్చో అనేది ఈ సెషన్స్ ద్వారా స్మైల్ తెలియజేస్తుంది.

బ్రిక్స్ సభ్య దేశాల మంత్రుల స్థాయి సదస్సులో డిజిటల్ హెల్త్ అమలు సమయంలో సవాళ్లు, అవకాశాల గురించి చర్చించిన - డాక్టర్ భారతి ప్రవీణ్ పవార్

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 4:కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ సహాయ మంత్రి డాక్టర్ భారతి ప్రవీణ్ పవార్ ఈరోజు ఇక్కడ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా బ్రిక్స్ సభ్య దేశాల మంత్రుల స్థాయి ప్రతినిధుల సమావేశంలో భారత దేశానికి ప్రాతినిధ్యం వహించారు. డిజిటల్ హెల్త్ అమలు సమయంలో సవాళు, అవకాశాలు గురించి మంత్రుల బృందం సభ్యులు చర్చించారు.

అన్ని స్థాయిలలో డిజిటల్ ఆరోగ్య సాంకేతికతలను పూర్తిగా స్వీకరించడంతో పాటు, బ్రిక్స్ సభ్య దేశాల్లో ప్రామాణిక పాఠ్యాంశాలను ఉపయోగించి సమర్థవంతమైన హెల్త్ ఇన్ఫర్మేటిక్స్ నిపుణుల క్యాడర్ ను నిర్మించడంలో బ్రిక్స్ వ్యూహంపై ఆమె భారతదేశ స్ఫూర్తి గురించి ఈ సందర్భంగా ప్రస్తావించారు. ఆరోగ్య విధానాల కోసం (బ్రిక్స్ కింద) ఆధారాల ఆధారిత డిజిటల్ సాంకేతికతలు, మరియు ఆవిష్కరణల భాండాగారం అభివృద్ధిపై భారతదేశం అంచనాలతో పాటు, కోవిడ్–19 సమయంలో డిజిటల్ ఆవిష్కరణలను ఉపయోగించడం ద్వారా ఆరోగ్య వ్యవస్థల స్థితిస్థాపకతను పెంపొందించే దిశగా భారతదేశం అనుసరించిన వ్యూహాత్మక విధానం గురించి కూడా ఈ సదస్సులో చర్చించడం జరిగింది.

ప్రారంభంలో, డాక్టర్ పవార్ మాట్లాడుతూ, కోవిడ్–19 మహమ్మారి నేపథ్యంలో డిజిటల్ ఆరోగ్యానికి ప్రాధాన్యత నిచ్చినట్లు పేర్కొన్నారు. "కోవిడ్ రెండు దశలు మనకు ప్రత్యేకమైన సవాళ్లను అందించాయి, దీని కోసం ప్రాంతీయ అవసరాలకు సున్నితమైన ప్రభావవంతమైన, మానవీయ విలువలతో కూడిన కేంద్రీకృత ప్రతిస్పందన అవసరం.

మహమ్మారిని నియంత్రించడంలో డిజిటల్ హెల్త్ సముచితంగా ఉపయోగించబడింది, మన ప్రతిస్పందనను బలోపేతం చేయడానికి మరింత శాస్త్రీయ, సమాచార ఆధారిత విధానం కోసం మనకు వీలు కల్పించింది." అని ఆమె వివరించారు.

భారతదేశంలో డిజిటల్ కార్యక్రమాల కోసం విస్తృతమైన నిర్మాణ కేంద్రంగా భారతదేశ జాతీయ డిజిటల్ హెల్త్ బ్లూప్రింట్ గురించి ఆమె వివరిస్తూ, "జాతీయ డిజిటల్ ఆరోగ్య మిషన్ (ఎన్.డి.హెచ్.ఎం) ద్వారా డిజిటల్ ఆరోగ్య కార్యక్రమాలను క్రమబద్ధీకరించడానికి మేము సిఫార్సులను అమలు చేస్తున్నాము. ప్రత్యేక ఆరోగ్య ఐ.డి. జారీ ద్వారా ఎన్.డి.హెచ్.ఎం. సౌకర్యాలు, అభ్యాసకుల కోసం సత్యానికి సంబంధించిన ఏకైక మూలాన్ని సృష్టించడంతో పాటు, డిజిటల్ విధానం ద్వారా వివిధ ఆరోగ్య సేవలను విస్తరించడానికి దారితీస్తుంది." అని పేర్కొన్నారు.

డిజిటల్ ఆరోగ్య పర్యావరణ వ్యవస్థను రూపొందించడానికి టెలి–మెడిసిన్ ద్వారా ప్రతి పౌరుడికి రియల్ టైమ్ క్లినికల్ మేనేజ్‌మెంట్, సరసమైన, అందుబాటులో ఉండే వైద్య సంప్రదింపుల కోసం అన్ని జిల్లా ఆసుపత్రులలో హాస్పిటల్ మేనేజ్‌మెంట్ సమాచార విధానాన్ని (హెచ్.ఎం.ఐ.ఎస్) అమలు చేయడంతో పాటు, సంబంధిత భాగస్వాములందరినీ కలుపుకొని ఆరోగ్య విపత్తు నిర్వహణ కోసం ఒక కార్యాచరణ ప్రణాళికను ఏర్పాటు చేయడం వంటి భారతదేశ తక్షణ క్షేత్ర స్థాయి ప్రాధాన్యతలను గుర్తించడం జరిగిందని, డాక్టర్ పవార్, ఈ సదర్భంగా తెలియజేశారు. మహమ్మారిని డిజిటల్ గా నిర్వహించడానికి మానవ వనరుల సముదాయాన్ని సృష్టించినప్పుడు, డాక్టర్లు, అనుబంధ వైద్య సిబ్బంది, నర్సులు, సమాజంలోని ఇతర వ్యక్తులతో సహా, కోవిడ్ ని నిర్వహించడానికి ముందు వరుసలో ఉన్న 16 మిలియన్లకు పైగా కోవిడ్ యోధులకు శిక్షణ ఇవ్వడానికి భారతదేశం ఐ–జి.ఓ.టి. (ఆన్–లైన్ శిక్షణా వేదిక) ను ఉపయోగించుకుంటున్న విధానాన్ని కేంద్ర మంత్రి, ఈ సందర్భంగా వివరించారు.

బ్రిక్స్ డిజిటల్ ఆరోగ్య వేదిక అనేది బ్రిక్స్ సభ్య దేశాలలో ఆరోగ్య సమాచార లభ్యతను నిర్ధారించడానికి తక్షణ అవసరమని డాక్టర్ పవార్ ప్రముఖంగా తెలియజేస్తూ, "ప్రపంచ శ్రేయస్సు కోసం సాక్ష్యం ఆధారిత డిజిటల్ ఆరోగ్య ఉత్తమ పద్ధతులను సృష్టించడానికి మనం సన్నిహితంగా, సహకారంతో పనిచేయాలి. సమాచారం ఇచ్చిపుచ్చుకోడానికీ, సమాచార లభ్యతతో పాటు, ప్రస్తుత కోవిడ్–19 మహమ్మారి వంటి వ్యాధుల నుండి రక్షణ కోసం సమాచారాన్ని సమన్వయం చేయడానికి, సంగ్రహించడానికి, పంచుకోవడానికి ప్రపంచ సామర్థ్యాలను పెంచడంలో, ఈ విధమైన ఏర్పాటు సహాయపడుతుంది." అని వివరించారు.

అంతర్జాతీయ డిజిటల్ ఆరోగ్య భాగస్వామ్యం, ప్రపంచ ఆరోగ్య సంస్థ, జి–20 దేశాల కూటమి మొదలైన సంస్థలు, వారి అనుభవం బ్రిక్స్ దేశాలకు పరిమితం కాకుండా డిజిటల్ టెక్నాలజీలను ఈ ప్లాట్‌ఫారమ్ యొక్క సామర్థ్యం ద్వారా తగిన విధంగా స్వీకరించాలనేది, భారతదేశం యొక్క ప్రధాన నిరీక్షణగా భావించబడింది.

కోవిడ్–19 నియంత్రణ సమయంలో అవలంబించిన సాంకేతికతలపై, ఆమె మాట్లాడుతూ, "మేము జాతీయ కోవిడ్ పోర్టల్ ద్వారా ఒక బలమైన యంత్రాంగాన్ని ప్రారంభించాము, ఇది నిఘా, పరీక్ష, లాజిస్టిక్ మేనేజ్‌మెంట్, డేటా ఆధారిత విశ్లేషణలు మొదలైన వాటిని సమగ్రపరిచింది. మేము "ఆరోగ్య సేతు" యాప్ తో పాటు, పౌరుల నుండి డేటాను సేకరించడానికి, సమాజంలో రాబోయే హాట్–పాట్ లను అంచనా వేయడానికి డిజిటల్ నిఘా యాప్ – "ఇతిహాస్" యాప్ ను ప్రాచుర్యంలోకి తెచ్చాము. 201 మిలియన్లకు పైగా డౌన్–లోడ్ లతో అత్యధికంగా డౌన్–లోడ్ చేయబడిన అప్లికేషన్లలో "ఆరోగ్య సేతు" ఒకటిగా నిలిచింది. అదేవిధంగా, ఆరోగ్య సేవలను పౌరుడి ఇంటి వద్దకు తీసుకెళ్లేందుకు, మేము భారతదేశంలోని జాతీయ టెలి–మెడిసిన్ వేదిక "ఈ–సంజీవని" యాప్ ను అభివృద్ధి చేయడం జరిగింది. ఇందుకోసం, అన్ని జిల్లాల్లో అంకితభావంతో పనిచేసే వైద్యులతో "టెలి–మెడిసిన్–హబ్" లను ఏర్పాటు చేస్తున్నాము. కోవిడ్ తో పాటు కోవిడ్ కాని వ్యాధుల ఆరోగ్య సంరక్షణ మద్దతు కోసం ఈ హబ్ లు తమ తమ ప్రాంతాల్లో అన్ని సౌకర్యాలను అందిస్తాయి." అని వివరించారు.

ప్రజారోగ్యంపై ఈ ప్లాట్–ఫారమ్ లలో కొన్నిఎలా శాశ్వత ప్రభావాన్ని చూపుతాయో కూడా ఆమె ప్రత్యేకంగా పేర్కొంటూ, "సమగ్ర ఆరోగ్య సమాచార వేదిక ద్వారా భారతదేశం వ్యాధి పర్యవేక్షణ కార్యక్రమాన్ని అందిస్తోంది, ఇది కమ్యూనిటీ నిఘా కోసం 33 ఎపిడెమిక్ పీడిత వ్యాధుల సదుపాయాల నుండి నిజ సమయ డేటాను అందిస్తుంది. భారతదేశం ప్రపంచంలోనే అతిపెద్ద టీకాలు వేసే కార్యక్రమాన్ని చేపట్టింది. మొత్తం ప్రక్రియ డిజిటల్ సాధనం కో–విన్ (కోవిడ్ పై విజయం) ద్వారా నిర్వహించబడుతోంది. కోవిన్ కు మాత్రమే పరిమితం కాకుండా సాంప్రదాయిక ఇమ్యునైజేషన్ కోసం కూడా టీకాలు వేసే కార్యక్రమ నిర్వహణ కోసం ఏ దేశమైనా వినియోగించడానికి వీలుగా భారత ప్రభుత్వం కో–విన్ ను ప్రపంచవ్యాప్త వస్తువుగా ప్రకటించింది." అని చెప్పారు.

భారత్ ఆతిథ్యమిస్తున్న బ్రిక్స్ డిజిటల్ ఆరోగ్య సదస్సు కు కేంద్ర ఆరోగ్య కార్యదర్శి శ్రీ రాజేష్ భూషణ్ అధ్యక్షత వహించారు. స్పెక్ట్రమ్ లో కోవిడ్–19 మహమ్మారి సమయంలో జనాభా పర్యవేక్షణ, క్రియాశీల కేసు కనుగొనడం, సంక్షోభంలో ఉన్న సాధారణ పౌరులతో కమ్యూనికేషన్ వంటి వాటితో సహా డిజిటల్ ఆరోగ్యాన్ని విస్తృతంగా అమలుచేయడంపై ఆయన గట్టిగా దృష్టి సారించారు. ప్రాథమిక సార్వత్రిక ఆరోగ్య కవరేజీని పూర్తి స్థాయిలో అమలుచేయడం కోసం డిజిటల్ సాంకేతిక పరిజ్ఞానాన్ని అన్ని దేశాలు వినియోగించడం పై ఈ సందర్భంగా ప్రముఖంగా చర్చించడం జరిగింది. డిజిటల్ ఆరోగ్యానికి సంబంధించి తమ విలువైన విజయాలు, సూచనలను పంచుకున్నందుకు సమావేశంలో పాల్గొన్న అన్ని దేశాలకు శ్రీ భూషణ్ ధన్యవాదాలు తెలిపారు.

పర్యావరణ హితంగా గణేష్ ఉత్సవాలు: మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి

నిర్మల్, సెప్టెంబర్ 4:: వినాయక నవరాత్రులను పర్యావరణ హితంగా జరుపుకోవాలని, మట్టి విగ్రహాలను ప్రతిష్ఠించి పూజలు చేయాలని మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి పిలుపునిచ్చారు. శనివారం నిర్మల్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మట్టి గణపతి విగ్రహాలను మంత్రి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ప్లాస్టర్ ఆఫ్ పారిస్‌తో వాతావరణ కాలుష్యం, నీటికాలుష్య సమస్యలు తలెత్తుతాయని, పర్యావరణపై అవగాహన పెంచేందుకే రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో పర్యావరణ హితమైన మట్టి వినాయక విగ్రహాలను తయారు చేసి పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ప్రకృతితో సహజీవనం చేస్తూ ముందుకు సాగితేనే మానవ మనుగడకు సార్థకత ఉంటుందని, అందుకే మట్టి గణపతులనే ప్రతిష్ఠించాలని కోరారు.కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో నిర్మల్ నియోజకవర్గంలో 12 వేల మట్టి విగ్రహాలను ఉచితంగా పంపిణీ చేయనున్నట్లు చెప్పారు. నిర్మల్ పట్టణంలో మూడు వేల విగ్రహాలను, మండల కేంద్రాలు, గ్రామాల్లో తొమ్మిది వేల విగ్రహాలను పంపిణీ చేస్తారని వెల్లడించారు. ప్రశాంత వాతావరణంలో వినాయక ఉత్సవాలను జరుపుకోవాలని కోరారు.

కళాకారులకు ఆత్మీయ సత్కారం.

రాజన్న సిరిసిల్ల, సెప్టెంబర్ 4:(నేటినిజం ప్రతినిధి): వేములవాడ నృత్య కళానికేతన్ సేవా సంస్థ ప్రధాన కార్యాలయం లో శనివారం కళాకారుల ఆత్మీయ సత్కారం కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమంలో ఆత్మీయ సత్కార గ్రహీతలు యెల్ల పోశెట్టి సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు, మారం ప్రవీణ్ కుమార్ సంస్థ సలహాదారులు ,వెంపటి సంతోష్ కుమార్ సంస్థ ఉపాధ్యక్షులను ఘనంగా సన్మానించి స్వామి వారి చిత్ర పటం అందజేసినారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సంస్థ న్యాయ సలహాదారులు నేరెళ్ల తిరుమల గౌడ్ పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శనివారం సంస్థ లో ఉన్న వీరికి ఉగాది ప్ర